

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 10 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 23





## దేవుళ్ల వద్ద రాజకీయం చేసిన నాయకులు ఎవరు కూడా

# పైకి ఎదగలేదు

- మేడారం మహా జాతరపై
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి
- వారంలో మేడారానికి సీఎం రాక
- వంద రోజులలో పనులు పూర్తి చేయాలి
- వనదేవతలకు ప్రత్యేక పూజలు
- పరిసరాల పరిశీలన, అధికారులతో సమీక్ష: మంత్రి సీతక్క



తాడ్వాయి సెప్టెంబర్ 09మేజర్ న్యూస్ సూర్య : వచ్చే ఏడాది జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, మేడారంలో జరుగునున్న పనులను మిగతా 2లో..



# కుట్టేస్తున్నాయి

## విజృంభిస్తున్న దోమలు... పెరుగుతున్న వ్యాధులు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్, ఉమ్మడి జిల్లాలో దోమలు స్వైరా విహారం చేస్తున్నాయి. దోమలు ప్రజలను కుడుతుండడంతో జ్వరాలతో బాధపడుతున్నారు. పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారడంతో దోమలు విజృంభిస్తున్నాయి. దోమలు దండయాత్ర చేస్తుండడంతో జనం వ్యాధుల బారిన పడుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో ఆసుప్రతులకు పరుగులు తీస్తున్నారు మిగతా 2లో..




## కాళోజి విశ్వ మానవతావాది

- ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ
- కాళోజి సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక
- ప్రధాన న్యాయమూర్తి పట్టాభి రామారావు
- బార్ అసోసియేషన్ లో ఘనంగా కాళోజి జయంతోత్సవం

7 లో

## లంబాడీల రిజర్వేషన్ పై కుట్రలు మానుకోవాలి

- ఉద్రిక్తంగా లంబాడీల ఆత్మగౌరవ మార్చ్
- లంబాడీ రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు ఆంగోత్ వినోద్ లోక్ నాయక్, డా గుగులోత్ రాజు నాయక్

3 లో





2 లో

## అమ్మ ఒడి వాహనం డ్రైవర్

# దురుసు ప్రవర్తన

- 9 నెలల నిండు గర్భిణి కిలోమీటర్ దూరం నడిపించిన వైనం
- డ్రైవర్ తీరుపై స్థానికుల తీవ్ర ఆగ్రహం



## పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా కాళోజి జయంతి ఉత్సవాలు



హనుమకొండ సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్: ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్ తో పాటు ఏ.ఓ, ఏసీపీలు, ఆర్.ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ ఒడి వాహనం డ్రైవర్ దురుసు ప్రవర్తన



గోవిందరావుపేట, సెప్టెంబర్ 9 (మేజర్ న్యూస్ సూర్య): గర్భిణీ స్త్రీలు, బాలింతలకు మెరుగైన వైద్య చికిత్సలు వైద్య సహకారం అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మఒడి కార్యక్రమం కొంతమంది డ్రైవర్ల వల్ల అపహాస్యం అవుతుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని చల్వాయి గ్రామంలో గల డబుల్ బెడ్ రూమ్ లో నివసించే దర్శనాల లక్ష్మి ప్రియా అనే 9 నెలల బాలింత మహిళకు మంగళవారం అత్యవసర వైద్య చికిత్స అవసరం ఉంది. అయితే అమ్మ ఒడి వాహనం సబ్ సెంటర్ల వారిగా బాలింతలను, గర్భిణీ స్త్రీలను తీసుకొని వెళ్తారు. ఈ క్రమంలో అత్యవసర వైద్య చికిత్స అవసరం ఉందని స్థానిక ఆశా వర్కర్ పంగ స్వరూప అమ్మఒడి డ్రైవర్ కు సమాచారం అందించినప్పటికీ కిలోమీటర్ దూరంలో ఉన్న రోడ్డు వరకు వస్తేనే వాహనంలో తీసుకువెళ్తానని దురుసుగా ప్రవర్తించినట్టు గర్భిణీ మహిళ, ఆమె కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సైతం ఇలాగే ఇబ్బందులు పెట్టారని వారు తెలిపారు. తాము నివసించే దగ్గరికి మెరుగైన రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ వాహన డ్రైవరు కావాలని మహిళలను ఇబ్బంది పెడుతున్నారని చికిత్స కోసం వచ్చే మహిళలతో పాటు అటెండర్ సైతం అనుమతించాలని కోరుతున్నారు. కాగా దురుసుగా ప్రవర్తించిన వాహనం డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని బాధిత మహిళ కుటుంబ సభ్యులు దర్శనాల సంజీవ, దర్శనల అశోక్ తో పాటు గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# కుట్టేస్తున్నాయి

మొదటి పేజీ తరువాయి..

ప్రధానంగా డెంగీ కేసులు పెరుగుతున్నాయి. రికార్డులకెక్కని కేసులు ఎన్నో ఉన్నాయి. టైఫాయిడ్ కేసులు కూడా పెరుగుతున్నాయి. ఇంటింటా జ్వర పీడితులు కనిపిస్తున్నారు. డెంగీ లక్షణాలు కనబడగానే చికిత్సలు పొంది బయట పడుతున్నారు. మరి కొందరు ప్లేట్ లెట్స్ పడి పోయి ఆసుపత్రుల పాలవుతున్నారు.

### తూ... తూ మంత్రంగా నివారణ చర్యలు...

దోమల నివారణకు తూ తూ మంత్రంగా చర్యలు తీసుకోవడంతో దోమలు దండ యాత్ర చేస్తున్నాయి. పట్టణాలతో పాటు పల్లెల్లో దోమల నివారణ కు చేపట్టాల్సిన చర్యలేవి క్షేత్ర స్థాయిలో జరగడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. చాలా చోట్ల ఫాగింగ్ ఊసే లేదు. దీంతో దోమల వ్యాప్తి ఆగడం లేదు. దోమలు పెరిగిన కొద్ది వ్యాధుల బారిన పడుతున్న వారి సంఖ్య



పెరుగుతుంది. అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# దేవుళ్ల వద్ద రాజకీయం చేసిన నాయకులు

# ఎవరు కూడా పైకి ఎదగలేదు

### 150 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు

### భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించాలి




మొదటి పేజీ తరువాయి..

పరిశీలించడానికి వారంలోగా ముఖ్యమంత్రి మేడారాన్ని పర్యటిస్తారని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కమంత్రి సీతక్క అన్నారు. మంగళవారం జిల్లాలోని ఎస్ఎస్ తాడ్వాయి మండలం మండలంలోని మేడారం గ్రామంలో జిల్లా కలెక్టర్ దివాకరటి.ఎస్,ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర లతో కలసి ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న విఐపి పార్కింగ్ రోడ్డు, పోలీస్ కంట్రోల్ రూమ్, హరిత హోటల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు పసుపు, కుంకుమ, సీరె, సారే, పూలు ,పండ్లు సమర్పించి మొక్కలు చెల్లించారు.అనంతరం మేడారంలోని ఐటీడీఏ సమావేశపు హాల్లో అమ్మవార్ల పూజారులు,అన్ని శాఖల అధికారులతో సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భక్తుల సౌకర్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 150 కోట్ల రూపాయలను కేటాయించిందని,కేటాయించిన నిధులతో ఆయా శాఖల అధికారులు 100 రోజుల నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గద్దెల ప్రాంతంలో పూజారుల మనోభావాలు దెబ్బ తినకుండా వారి సూచనలు మేరకు నూతన హంగులతో శ్వాశతంగా నిలిచిపోయేలా పనులు చేయాలని,మేడారం గ్రామస్తులు, పూజార్ల





అభిప్రాయాలను సైతం పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర పండుగనే కాకుండా మరో కుంభమేళా తరహాలో జరగనున్న జాతరకు సామాన్య పౌరుని నుండి రాష్ట్రపతి,ప్రధానమంత్రి లాంటి ముఖ్యులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వివిఐపి లకు ఇబ్బందులు రాకుండా విమానాలు సైతం దిగే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈసారి చేపట్టనున్న పనులు శాశ్వతంగా ఉండే విధంగా పనులపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. దేవుళ్ళు కలిగిన ప్రాంతంలో రాజకీయాలు చేసే ఏ రాజకీయ నాయకుడు ఎదగలేదని,రానున్న మహా జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించేలా జాతర ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ స్థపతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ ఈ శివ నాగిరెడ్డి,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు,డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు,ఈ ఓ వీరస్వామి, ఆర్కిటెక్చర్ అధికారులు,పసర సీఐ దయాకర్,ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, పూజారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సరుకుల పంపిణీ చేసిన మంత్రి సీతక్క

### దాతలు మరింతగా ముందుకు రావాలని పిలుపు



గోవిందరావుపేట, సెప్టెంబర్ 9 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన 495 కుటుంబాలకు యునైటెడ్ వే, ఇన్ఫోసెస్ సంస్థల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీలో భాగంగా గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్టు నగర్ లో పలు గ్రామాల లోని 149 కుటుంబాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ యునైటెడ్ వే ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికి బియ్యం, పప్పులు, నూనె, గోధుమ పిండి, సబ్బులు తదితర నిత్యావసర సరుకులను అంద చేయడం జరుగుతుందని తెలిపారు. బాధిత కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ సహాయాన్ని అందించడం మూసుకొచ్చారని అన్నారు. ప్రతి సంవత్సరం భారీ వర్షాల వలన పలు గ్రామాల్లో ప్రజలు నష్టపోతుంటారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వంతో పాటు సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని, ఏ ఒక్క కుటుంబం ఆహారం లేక ఇబ్బందులు పడకుండా నిత్యవసర సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు కూడా అవసరమైన సహాయం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే, ఇన్ఫోసెస్ సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# లంబాడీల రిజర్వేషన్ పై కుట్రలు మానుకోవాలి

### ఉద్రిక్తంగా లంబాడీల ఆత్మగౌరవ మార్చ్

### లంబాడీ రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు ఆంగోత్ వినోద్ లోక్ నాయక్, డా గుగులోత్ రాజు నాయక్


హనుమకొండ, సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య: లంబాడీల రిజర్వేషన్ పై కుట్ర చేస్తున్న మాజీ ఎంపీ సోయం బాపూరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మానుకోవాలని లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు ఆంగోత్ వినోద్ లోక్ నాయక్, డా.గుగులోతు రాజు నాయక్ లు అన్నారు. మంగళవారం హనుమకొండ నక్కలగుట్ట తాను నాయక్ విగ్రహం వద్ద లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన లంబాడి ఆత్మగౌరవ మార్చ్ లో వారు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా ఆర్టికల్ 342 ద్వారా 1976లో ఎస్టీ జాబితాలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు, రాష్ట్రపతి ముద్ర ద్వారా ప్రత్యేక బిల్ చేసి ప్రత్యేక భాష, వేషం, సంస్కృతి, సాంప్రదాయాలు, తండాలను ఏర్పాటు చేసుకొని ఉన్న లంబాడీలను ఎస్టి జాబితాలో ఇందిరాగాంధీ నాయకత్వంలో చేర్చారని కావాలని రాజకీయ కుట్రతోనే అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపూరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని తెలిపారు. రాజ్యాంగాన్ని నమ్ముకుని ఈ దేశ మూలవాసులుగా ఉన్న లంబాడీలు స్వతంత్ర ఉద్యమంలో, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో, రైతాంగ సాయుధ పోరాటంలో, ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమంలో





ప్రాణాలను అర్పించి కొట్లాడి ముందు వరుసలో ఉన్నారని గుర్తు చేశారు. స్వాతంత్రానికి ముందు తెలంగాణ ప్రాంతం నిజాం స్టేట్ లో ఉండడంవల్ల ఆంధ్ర ప్రాంతం మద్రాస్ రాష్ట్రంలో ఉండడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి 1948 ఆపరేషన్ పోలో తర్వాత విమోచనం రావడం వల్ల లంబాడీలు ఎస్టీ జాబితాలో చేర్చే విషయంలో తప్పిదం జరిగిందని 25 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్టీలను కించపరుస్తూ పిటిషన్లు దాఖలు చేసి లంబాడి ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతూ అయోమయానికి గురిచేయడం సరైన విధానం కాదని హెచ్చరించారు. లంబాడి ఆత్మగౌరవ మార్చ్ కు వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల నుంచి మండలాల నుంచి అనేకమంది లంబాడీలు కదిలి వచ్చారు. కార్యక్రమంలో గిరిజన సీనియర్ నాయకులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఉదయ్ సింగ్, ఆంగోత్ భద్రయ్య, కెలోతు బిక్షపతి నాయక్, లకవతు రవీందర్ నాయక్, అశ్విన్ రాథోడ్, దుంగ్రోతు కిషోర్ నాయక్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు వెంకట్ నాయక్, రమేష్ నాయక్, అశోక్ నాయక్, కునుసోతు మురళి నాయక్,విజయ్ నాయక్, భూక్య రాజు నాయక్, డాక్టర్ చందు నాయక్, హేమ నాయక్ కరెంట్ గిరిజన జేఏసీ అజ్మీరా శ్రీరామ్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాలోత్ రమేష్ నాయక్, రమేష్ రాథోడ్,కుర్ర శోభన్,మంత్రు నాయక్, సుభాష్ నాయక్,పోరిక రాహుల్, జగన్ నాయక్,వాలు నాయక్,సంతోష్ నాయక్,రాయల్ లంబాడీ విజయ్, గోపాలపూర్ అధ్యక్షులు జవహర్ నాయక్, కేయూ తిరుపతి, అనూష అజ్మీరా, బానోతు శిరీష, నవ్యశ్రీ, సంగీత, ఆరట్స్ కళాశాల అనిల్ , కెడిసి కళాశాల నవీన్ నాయక్, బోడ నరసింహ,భూక్యా భద్ర,దీన్ దయాల్నగర్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



ఏటూరునాగారం, సెప్టెంబర్ 09 ( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం మండల కేంద్రంలోని స్థానిక వై జంక్షన్ వద్ద వీర నారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఉదయం పది గంటలకు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించను న్నారు. ఈ యొక్క కార్యక్రమం గూర్చి ఫౌండేషన్ సభ్యులు



పలు రాజకీయ పార్టీలకు,కుల సంఘాల పెద్దలకు ఆహ్వాన పత్రికలు అందచేశారు.ఈ యెక్క విగ్రహాన్ని గత సంవత్సరం వై జంక్షన్ మూడు కూడలిలో ఏర్పాటు చేసి మంత్రి సీతక్క చేతుల మీదుగా,అధికారులతో ఆవిష్కరించారు.ఈ యొక్క కార్యక్రమానికి మండలం లోని ఆయా రాజకీయ పార్టీలు, కుల సంఘాల పెద్దలు ,రజక సంఘం సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని ఆహ్వాన పత్రికలు అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో మెమోరియల్ ఫౌండేషన్ ,మండల అధ్యక్షుడు పర్వతాల దయాకర్, కోశాధికారి ముక్కెర లాలయ్య, ప్రధాన కార్యదర్శి మడిగెల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## రేగొండ మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



రేగొండ, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రేగొండ మండలంలో 12 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల కృషి సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులే దేశానికి దిక్సూచి. విద్యార్థుల ప్రగతి ద్వారానే సమాజం ముందుకు సాగుతుందన్నారు. యాసిన్, దేవేందర్, విజయలక్ష్మి, లింగయ్య, మోహన్ సింగ్, సుధ, షర్మిల, మంజుల, సునిత, సుమలత, నరేష్, హేమలత ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో ఉన్నారు. మా బాధ్యత మరింత పెరిగింది. విద్యార్థుల అభివృద్ధి కోసం ఇంకా ఎక్కువ కృషి చేస్తామని ఉత్తమ ఉపాధ్యాయులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేగొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి, పిఆర్టియు రేగొండ మండల అధ్యక్షులు దుస్స సధాకర్, పోతర్ల సతీష్, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కాళోజి సేవలు చిరస్మరణీయం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 09 ,మేజర్ న్యూస్: తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి, సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా కలెక్టరేట్లో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్,బెన్షలోమ్ తో కలిసి కలెక్టర్ హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మాండలికం లో సామాజిక రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని, ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా కాళోజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. కార్యక్రమం లో వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# గిర్మాజీపేట ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఆటోనగర్ లోని గిర్మాజీపేట ప్రభుత్వ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షయ పాత్ర వారిచే వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు రుచి గురించి అడిగి తెలుసుకుని, నిర్వాహకులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. ఆపై హైస్కూల్ తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థుల తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల పఠన సామర్థ్యాన్ని పదిశీలించి, పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షించారు. మెరుగైన బోధన అందించుటకు



ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల విద్య ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే జీవిత లక్ష్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇష్టపడి చదవాలని, మానసిక ఒత్తిడికి



గురికావొద్దని సూచించారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. మెరుగైన విద్య బోధించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట డిఆర్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ ఇక్బాల్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భోపాల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# పండ్లు, కూరగాయల సాగులో జిల్లా రైతులను ప్రోత్సహించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లాలో పండ్లు, కూరగాయల సాగులో జిల్లా రైతులను ప్రోత్సహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలతో జిల్లాలో పండ్లు, కూరగాయల సాగు, వాటి అమ్మకాలు, ఇతర ప్రాంతాల నుండి ఎంతెంత వస్తుంది, పట్టు పరిశ్రమ, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ విస్తీర్ణంలో వరి సాగు అవుతుందని, చాలామంది రైతులు వరి సాగుకే మొగ్గు చూపిస్తున్నారని అన్నారు. ఫ్రూట్స్, వెజిటబుల్స్ కు ఎప్పుడు కూడా మంచి మార్కెట్ ఉంటుందని తెలిపారు. ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకోకుండా జిల్లాలోనే ఫ్రూట్స్, వెజిటబుల్స్ సాగు అయ్యే విధంగా అధికారులు రైతులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఫ్రూట్స్, వెజిటబుల్స్ ను మహిళా సమాఖ్యల ద్వారా ఒక బ్రాండింగ్ చేస్తూ లాభాలా బాటలో పయనించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా మహిళా





సమాఖ్య ఆధ్వర్యంలో కొంత భూమిని లీజుకు తీసుకుని పట్టు సాగు చేయాలని సూచించారు. మహిళా సమాఖ్య ద్వారా కందులు కొనుగోలు చేసిన అనంతరం ప్రాసెస్ చేసిన తరువాత పప్పు అమ్మకాలు సాగించాలన్నారు. మహిళా సమాఖ్య, మహిళా ఎఫ్ పీ వోలకు మార్గనిర్దేశం చేస్తూ లాభాలు పొందే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. డిఆర్డిఎ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్యల ద్వారా దాల్ మిల్ నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో ఫ్రూట్స్, వెజిటబుల్స్ సాగయ్యే విధంగా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలుపైనే కాకుండా ఫ్రూట్స్, వెజిటేబుల్స్ మార్కెటింగ్ చేయడం పై ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, మహిళా సమాఖ్యలు లాభాల బాటలో పయనించాలన్నారు. సమావేశంలో డిఆర్డివో మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, ఉద్యాన శాఖ అధికారి అనసూయ, మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఇతర అధికారులతో పాటు ఐనవోలు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# నల్లా పన్ను బకాయిల వసూళ్లపై దృష్టి సారించండి

## నగర మేయర్ గుండు సుధారాణి

## రెవెన్యూ అధికారులతో నల్లా పన్ను బకాయిల వసూళ్ల పై సమీక్ష




వరంగల్ టౌన్, సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య: నల్లా పన్ను బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలని నగర మేయర్ గుండు సుధారాణి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఆర్ ఓ లు, ఆర్ ఐ లతో నల్లా పన్ను బకాయి ల వసూళ్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇప్పటివరకు వసూళ్లు జరిపిన నల్లా బకాయిలను ఆర్ ఐ ల వారిగా అడిగి తెలుసుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. పేరుకుపోయిన నల్లా బకాయిల వసూళ్ల లక్ష్యం రూ.45 కోట్లు ఉందన్న మేయర్ ఏ బి సి మూడు కేటగిరీలుగా విభజించి వసూళ్లు చేయాలని సూచించారు. పెద్ద మొత్తం లో బకాయి ఉన్న వారి జాబితాను బిల్ కలెక్టర్ల వారిగా అందజేసి వసూళ్లు చేయాలని, గత సంవత్సరం కంటే ఈసారి సుమారు 12 శాతం అధిక లక్ష్యాన్ని సాధించాలని సి డి ఏం ఏ నుండి ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. ఇందుకోసం ఇప్పటినుండి సమాయత్తం కావాలని, పెద్ద మొత్తంలో బకాయి ఉన్న 150 మంది జాబితా తయారుచేసి బిల్ కలెక్టర్ ల వారిగా అందజేసి వసూళ్లు జరపాలని మేయర్ తెలిపారు. కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఆర్ ఓ లు షెహజాది బేగం, శ్రీనివాస్, ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం ఖ్యాతిని ప్రపంచం నలుమూలల తెలిసేలా జాతర ఏర్పాట్లు



**ఈ నెల 13న మేడారంకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత రెడ్డి పర్యటనను విజయవంతం చేద్దాం**

**మేడారం దేవతల పైన రాజకీయాలు చేస్తున్న బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులకు దేవతల శాపాలు తగులుతాయి**

**శవ రాజకీయాలు చేయడం కాదు, దమ్ముంటే ప్రజాసేవ చేయండి**

**ఆసియా ఖండంలో అతి పెద్ద రెండవ కుంభమేళాను భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తాం**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో సీతక్క వెల్లడి**

గోవిందరావుపేట, సెప్టెంబర్ 9 (మేజర్ న్యూస్ సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి సీతక్క అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలోని సోమలగడ్డ రోడ్డు ఎదురుగా ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క విచ్చేసి మేడారం సమ్మక్క – సారలమ్మ తల్లుల విశిష్ఠత ప్రపంచం నలుమూలల తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లు నిర్వహిస్తామని, ఈ నెల 13న మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. పార్టీ పదేండ్లు అధికారంలో ఉండి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తా అని భర్తీ కూడా చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 53000 ఉద్యోగాలను భర్తీ చేశాం అని, ఇంకా 22000 ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం అని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం అని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసిందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఐ.టి.డి.ఏ. పరిధి నుండి గిరిజన ప్రాంతాల్లో ఇండ్లు ఎక్కువగా వచ్చేలా మాట్లాడి, 1500 ఇండ్లు అదనంగా ఇవ్వడం జరిగిందని, అలాగే రైతు భరోసాతో సంవత్సరానికి 12000 రూపాయలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, రేషన్ కార్డులు లేని వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం అని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడతంకుడా మంజూరు చేస్తాం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని కోరారు. ప్రజల్లోకి కార్యకర్తలు చొచ్చుకొని పోవాలి అని ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నాయకులు అడుగులు వేసి అర్హులైన వారికి ప్రజాపాలన పథకాలు చేరే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేయాలని, ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల లోపు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని, మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్



సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచిత డ్వాక్రా రుణాలు ఇచ్చి మహిళలను అభివృద్ధి పథంలో నడుపుతున్నదని, అలాగే రైతులకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు 2018 నుండి డిసెంబర్ 9 2023 వరకు పంట రుణాలు తీసుకున్న వారికి 2 లక్షల పంట రుణమాఫీ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, అలాగే రైతు భరోసా ద్వారా ఎకరానికి 12000 రూపాయలు సంవత్సరానికి రైతులకు అందించడం జరిగింది అని, అలాగే రైతు కూలీలకు కూడా 12000 రూపాయల భరోసా కూడా అందించడం జరిగింది అని, కాబట్టి ప్రతి ఒక్క పథకం కూడా గడప గడపకు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేను ఉంటానని, రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులకు అందేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. మీ కుటిల రాజకీయాలను, దీచ రాజకీయాలకు లొంగిపోయే వ్యక్తిని కాదని అన్నారు. మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర ఖ్యాతిని పెంచేలా, ప్రపంచం నలుమూలల మేడారం జాతర విశిష్ఠత తెలిసేలా మేడారం జాతర నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాది రాంరెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పొలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి ని

# ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలి

**లబ్ధిదారులకు దశల వారీగా నగదు త్వరగా జమ కావాలి**

**ఎస్‌హెచ్‌జి రుణ లక్ష్యం చేరాలి**

**మండల స్థాయిలో అధికారులు కోఆర్డినేషన్ తో పని చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్ : మండల స్థాయిలో అధికారులు సమన్వయము తో పని చేసి అన్ని అంశాల లో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోని జిల్లా ను రాష్ట్ర స్థాయి లో ముందంజ లో నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, కొత్త అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం ,తదితర అంశాల పైన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం కాన్ఫరెన్స్ హల్ లో రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడుతూ మంజూరైన ఇంకా నిర్మాణం ప్రారంభం కానీ ఇళ్ల కి సంబంధించి గ్రౌండింగ్ ప్రక్రియ వేగవంతం కావాలన్నారు. అలాగే వివిధ దశల్లో నిర్మాణం పూర్తి అయిన ఇళ్ల వివరాలను ఆన్లైన్ లో తొందరగా నమోదు చేసి లబ్ధిదారులకు నగదు అందేలా ఎంపీడీఓ లు కృషి చేయాలన్నారు. వారం వారం మండలాల్లో ఇందిరమ్మ కమిటీ సమావేశాలు జరగాలని, ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణాల పురోగతి మీద, నిర్మాణాలకు కావలిసిన ఇసుక మొరం తదితర అంశాలకు సంబందించిన ధరల మీద రివ్యూ చేయాలన్నారు.కొత్తగా మంజూరు అయిన గ్రామ పంచాయతీ, అంగన్వాడి భవనాల నిర్మాణాలను ప్రారంభించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్స్ నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరిగిందని, వాటిని వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులకి సంబందించిన కలెక్టర్ మాట్లాడుతూ అన్ని అంశాలలో జిల్లా ముందంజ లో ఉండే విధంగా ఎంపీడీఓ లు క్రింది స్థాయి సిబ్బంది తో సమావేశం పెట్టుకొని పురోగతి సాధించేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు.గ్రామాల్లో ఉపయోగపడే



పనులను చేపట్టలన్నారు. టాస్ లో భాగం గా మధ్యలో చదువు మానేసిన వారిని పదవ తరగత, ఇంటర్ పరీక్ష రాసేందుకు ఆన్లైన్ ల్లో దరఖాస్తు చేపించాలన్నారు.మహిళా సంఘాల రుణాలకు సంబందించి కలెక్టర్ మాట్లాడుతూ రుణ మంజూరు లక్ష్యం చేరేలా ఏపీఎం, సి సి లు కృషి చేయాలన్నారు.అలాగే రుణాలను రికవరీ చేసే విషయం లో ఏపీఎం లు మరింత దృష్టి పెట్టాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఇచ్చే యూనిఫామ్ కి సంబందించి రెండవ జత ను త్వరగా కుట్టి విద్యార్థులకు పంపిణి కావాలన్నారు. వనిత టీ స్టాల్ బ్రాండ్ నాణ్యత, రుచి ని కాపాడే విధంగా మరిన్ని ఏర్పాటు కి జిల్లా లో చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ఎఫ్బిఎస్ పథకం కి అర్హులైన వారిని గుర్తించాలన్నారు. రివ్యూ లో డి ఆర్ డి ఓ, డీపీవో, జడ్పీ డిప్యూటీ సీఈఓ,డి డబ్ల్యూ ఓ, హౌసింగ్ డి డి, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, పి ఆర్ ఇంజనీరింగ్ అధికారులు,ఎంపీడీఓ లు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు



## కాళోజీ సేవలు చిరస్మరణీయం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు**



హనుమకొండ, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్ సూర్య: ప్రముఖ కవి, పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ కాళోజీ జంక్షన్ లోని కాళోజీ నారాయణరావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాళోజీ జయంతి ఉత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు అక్కడికి వచ్చిన విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. అదేవిధంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కాళోజీ జయంతి ఉత్సవాన్ని అధికారులు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, ఇతర అధికారులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిఆర్ఓ వైవి గణేష్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు జీవితం రచనలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. తెలంగాణ భాషా సాహిత్యానికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డీఈవో వాసంతి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్రూర్ లో ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం




## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న

తొర్రూరు సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక డివిజన్ కేంద్రంలోఇజ్రాయెల్ మంత్రులకు వ్యతిరేకంగా నిరసన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అనంతరం ఇజ్రాయెల్ మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ దిష్టి బొమ్మను తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలన్న లు మాట్లాడుతూఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ సెప్టెంబర్ 8 నుండి 10 వరకు భారతదేశాన్ని సాందర్శిస్తున్నారని. ఇజ్రాయెల్ గాజాలో మారణహోమం కొనసాగిస్తున్నప్పటికీ గాజా , వెస్ట్ బ్యాంక్లో పాలస్తీనియన్లపై దాడులను తీవ్రతరం చేస్తున్నప్పటికీ, ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సిద్ధం కావాలని భారత ప్రభుత్వం ఇజ్రాయెల్ మంత్రిని ఆహ్వానించిందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్శనను సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సెప్టెంబర్ 10, 2025న ఈ సందర్శనకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని అన్ని శాంతి, న్యాయాన్ని ప్రేమించే శక్తులకు పిలుపునిస్తున్నామన్నారు. ప్రధానంగా గాజాలో తక్షణ శాశ్వత కాల్పుల విరమణ జరగాలని. గాజాలో మారణహోమానికి కారణమైన ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు ఇతర ఇజ్రాయెల్ నాయకులపై విచారణ చేపట్టాలని భారత ప్రభుత్వం. మారణహోమం కోసం ఇజ్రాయెల్ ప్రభుత్వంతో అన్ని సంబంధాలను తెంచుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న డివిజన్ నాయకులు నక్క యాకన్న ఎస్కే సాజన్ యుగంధర్ రాములు వర్రె వెంకన్న పీడీఎస్యు డివిజన్ కార్యదర్శి ఉడుత వేణు దొనికె రాములు ఉపేంద్ర నాగమ్మ నాగెలి శీను పల్లె రమేష్ ఈ తదితరులు పాల్గొన్నారు.



# 146 మంది జిపిఓలకు పోస్టింగ్ ఉత్తర్వులు జారీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9,మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని 146 మంది గ్రామ పరిపాలన అధికారులకు అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, లు పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మంగళవారం 146 మంది ఎక్కలు వారు కోరుకున్న ఆప్షన్ ప్రకారం అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ లు జిపిఓలకు పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

# మహబూబాబాద్ మండలంలో యూరియా పంపిణి, టోకెన్ల జారీ లేదు

## వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మండల పరిధిలోని రైతు వేదికల వద్ద, సొసైటల వద్ద బుధవారం యూరియా టోకెన్లు జారీ చేయడం లేదని మహబూబాబాద్ ఏవో తిరుపతి రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున రైతు సోదరులు గమనించి యూరియా టోకెన్ల కోసం రావొద్దని పేర్కొన్నారు. యూరియా పంపిణీ కి కొత్త టోకెన్లు ఎప్పుడు జారీ చేస్తామనేది తెలియజేస్తామని ఏవో పేర్కొన్నారు.

# మృత్తుడి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ



మహాదేవపూర్ సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో సెక్యూరిటీ గార్డు గా పనిచేస్తున్న గోల్కొండ చిన్ని కుమారుడు సామ్యూల్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు.విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ప్రగాఢ సానుభూతి తెలిపారు.మంగళవారం ఎంపీ వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఎంపీ అభిమానులు కొన్ని నెలలకు సరిపడే బియ్యంతో పాటు కిరాణా సామాను సామ్యూల్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిర్రం మహేష్, చింతకుంట్ల సతీష్, నల్లభూగ నాగరాజు,ఆసుపత్రి సిబ్బంది హసేన్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కవి కాళోజి జీవితం స్ఫూర్తిదాయకం

## మల్హర్ ఇంచార్జి ఎంపిడిఓ రాంమూర్తి



మల్హార్,సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య :ప్రజాకవి కాళోజి నారాయణ రావు జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిదాయకంగ తీసుకుని ముందుకు సాగాలని మల్హార్ రావు మండల ఇంచార్జి ఎంపిడిఓ రాంమూర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా కవి కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరించుకుని తెలంగాణ బాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం ఇంచార్జి ఎంపిడిఓ రాంమూర్తి మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలోని ఎంతోమంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనికుడు కాళోజీ అని,తెలంగాణ ఉద్యమం కోసం తన రచనల ద్వారా స్ఫూర్తిని కలిగించారని, యాస, భాష కవిత్వం ద్వారా తెలంగాణ జాతిని చైతన్యం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది కాళోజి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలనే సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం పనిచేసిన మహా వ్యక్తి కాళోజీ

## యువత కాళోజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

## కే.యు అసిస్టెంట్ ప్రొఫెసర్ - డా.కర్రె సదాశివ్

## ఎల్.బి కళాశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

వరంగల్ సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి,సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అని తెలుగు శాఖ సహాయ ఆచార్యులు డా.కర్రె సదాశివ్ అన్నారు. ప్రజాకవి,పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మంగళవారం లాల్ బహదూర్ కళాశాలలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అరుణ డిఎచ్ రావ్ తో కలిసి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మాండలికంలో సామాజిక రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని,ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా కాళోజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు.సమావేశంలో చిన్నారి అనన్య తన గానంతో అందరిని ఆకట్టుకుంది.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె.రాజేందర్ రెడ్డి,డిగ్రీ కో ఆర్డినేటర్ మధుకర్ రావు,తెలుగు విభాగ అధిపతి ఉమ్మగోని శ్రీనివాస్,అధ్యాపకులు కె.యాకయ్య,రాఘవేందర్ రెడ్డి,హింగే రాజేశ్వరరావు,నగేష్, విద్యార్థినీ, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



# కాళోజి విశ్వ మానవతావాది



### ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ

### కాళోజి సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక

### ప్రధాన న్యాయమూర్తి పట్టాభి రామారావు

### బార్ అసోసియేషన్ లో

### ఘనంగా కాళోజి జయంతోత్సవం

వరంగల్ లీగల్ :సెప్టెంబర్ 9: మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ ప్రజా కవి కాళోజి విశ్వ మానవతా వాది అని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివి నిర్మల గీతాంబా అన్నారు. ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి, తెలంగాణ బాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ,హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ అంబేద్కర్ హాలులో మంగళవారం కాళోజి జయంతిని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుదీర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబా మాట్లాడుతూప్రజాకవి కాళోజి రచనలు ప్రజలలో చైతన్యం కలిగించాయని ఆయన సాహిత్యం సమాజానికి దిశానిర్దేశం చేసిందన్నారు.కాళోజి ఒక ప్రాంతానికి, ఒక తత్వానికి కట్టుబడని మహా కవియని, అంతకుమించి విశ్వమానవతావాదియని అన్నారు .అనంతరం విశిష్ట అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ కె పట్టాభి రామారావు మాట్లాడుతూ కాళోజీ బానిసత్వాన్ని ఎప్పుడూ సహించక ,అధిపత్యాన్ని ధిక్కరిస్తూ,ఒక్క సిరాచుక్క లక్షలాది మెదళ్లకు కదలిక అంటూ తన రచనల ద్వారా చైతన్యాన్ని నింపాడని,న్యాయవాదులకు, విద్యార్థులకు కాళోజి స్ఫూర్తి ఎంతో అవసరమని అన్నారు.అనంతరం విశేష అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం సీనియర్ ప్రొఫెసర్ డా. బన్న ఐలయ్య మాట్లాడుతూ కాళోజి కవిత్వంలోని ప్రజాస్వరం గురించి వారు జీవత పర్యంతం ప్రజల పక్షపాతిగా నిలబడి ఆధిపత్య భావాన్ని ,అన్యాయాన్ని సహించని వారి వ్యక్తిత్వం గురించి



విశేషంగా వివరిస్తూ, తెలంగాణ భాషా ప్రత్యేకతను సాధికారికంగా విశ్లేషించారు.అనంతరం కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ మాట్లాడుతూ కాళోజీ ప్రజలభాషకు అండగా నిలిచి, తెలంగాణ భాషకు పట్టం కట్టినాడని,నా గొడవ అంటూనే నరులందరి బాధనుఅడుగడుగున నిక్షిప్తం చేసినాడని,అన్యాయాలపై అలుపన్నదిలేక తిరుగబడి అహర్నిశలూ మానవతావాదంతో మనుగడ సాగించి తెలంగాణ ప్రజల హృదయాలలో శాశ్వతంగా మహాకవిగా, మాననీయుడుగా ,ప్రజా కవిగా చిరస్థాయిగా నిలిచిపోయాడని కాళోజి కీర్తిని కొనియాడారు.ఈ క్రమంలో కాళోజి రచనలను ప్రశంసిస్తూ పలువురు న్యాయవాదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల అదనపు జిల్లా కోర్టు,సబ్ కోర్టు న్యాయమూర్తులు, మెజిస్ట్రేట్ లు,బార్ కౌన్సిల్ సభ్యులు భైరపాక జయాకర్,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్ , వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన కార్యదర్శులు దండ పంతుల రమాకాంత్ ,కొత్త రవి, మహిళ సంయుక్త కార్యదర్శులు రేవూరి శశిరేఖ, నాగేంద్ర మణి వరంగల్ బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ముసిపట్ల శ్రీధర్ గౌడ్ గ్రంధాలయ కార్యదర్శి గుండా కిషోర్ ,కార్యవర్గ సభ్యులు ఇజ్జగిరి సురేష్ ,మర్రి రాజు వరంగల్ ,హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ల న్యాయవాదులు. తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కకు పాలాభిషేకం చేసిన మైనార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు

ఏటూరునాగారం, సెప్టెంబర్09( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం లో మైనారిటీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 1.5 కోట్ల రూపాయలు మంజూరు చేసిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క చిత్రపటానికి కృతజ్ఞతలతో మంగళవారం క్షిరాభిషేకం చేసిన మైనారిటీ యూత్ కాంగ్రెస్ నాయకులు. మండల యూత్, ఉపాధ్యక్షులు సయ్యద్ ముస్తఫా ఆధ్వర్యంలో కార్యక్రమము నిర్వహించడం జరిగింది.అలాగే వారు మాట్లాడుతూ మండల మైనారిటీల అభివృద్ధి కి కృషి చేస్తున్న మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్ తో పాటు,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మాజీ జడ్పీటీసీ ఎండీ సలీం -వలియాభి, సయ్యద్ అన్వర్, మహమ్మద్ అజ్మత్,మహమ్మద్ రిజ్వాన్, మహమ్మద్ ఖాజా హుస్సేన్,సయ్యద్ చాంద్ పాషా,సయ్యద్ బాబా,సయ్యద్ జహీర్, మహమ్మద్ మునీర్, సయ్యద్ రహ్మాన్,మహమ్మద్ గయాజ్, ఏటూరునాగారం జమా మసీద్ కమిటీ సభ్యులు, జిల్లా, మండల, గ్రామ సీనియర్ మైనారిటీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు



ఏటూరునాగారం, సెప్టెంబర్09 మేజర్ న్యూస్ సూర్య : మండల రెవెన్యూ కార్యాలయంలో ,మంగళవారం కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ కాళోజీ కి పూల మాల వేసి ,టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుక నీది, చావు నీది,బాగు అంతా దేశానిది అంటూ కాళోజిని స్మరించుకున్నారు.కాళోజీ సేవలను కొనియాడారు.అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఐ కిరణ్,సీనియర్ అసిస్టెంట్ ధనలక్ష్మి,జూనియర్ అసిస్టెంట్ నర్సింగరావు , వెంకట నర్సమ్మ, లావణ్య, కావ్య,వి ఆర్ ఏ లు కృష్ణ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

### రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదములు-అబ్బు సతీష్

కన్నాయిగూడెం, సెప్టెంబర్09(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని కన్నాయిగూడెం రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. కన్నాయిగూడెం మండలం వ్యాప్తంగా రక్తదాతలు



స్వచ్చందంగాగా వచ్చి 64 యూనిట్ల రక్తం అందించారు. కన్నాయిగూడెం మండల దాతల ద్వారా సేకరించిన రక్తంను భద్రాచలం రెడ్ క్రాస్ బ్రాంచ్



వాళ్లకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా కన్నాయిగూడెం మండల మాజీ ఎంపీపీ జనగం సమ్మక్క , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ స్నేహారెడ్డి , మండల వ్యవసాయశాఖ అధికారి మహేష్ మాట్లాడుతూ అన్ని దానల్లో రక్తదానం గొప్పదని, రక్తదానం చేయ



టం అంటే ప్రాణదానం చేయటంతో సమానము అని అన్నారు. ఇలాంటి కార్యక్రమం కు చేస్తూ, రక్తకొరత లేని సమాజం కై అడుగులు వేస్తూ ఆదర్శం గా నిలుస్తున్న ముప్పనపల్లి సహాయ నిధి వ్యవస్థాపకులు అబ్బు సతీష్ మరియు సభ్యులను కొనియాడారు. రక్తదానం చేసిన రక్తదాతలకు అభినందనలు తెలుపుతూ సర్టిఫికెట్ లు అందచేసినారు. ఈ కార్యక్రమం లో సహాయ నిధి సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్య పై విద్యార్థులలో ఆసక్తి పెంచాలి

**అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు గర్భిణీలకు పౌష్టిక ఆహారం కోసం అందజేస్తున్న భోజనం,**

**కోడిగుడ్లు తాజాగా ఉండాలి**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



దేవరుప్పుల, సెప్టెంబర్ 09 ,మేజర్ న్యూస్ సూర్య: విద్య పై విద్యార్థులలో ఆసక్తి పెంచాలని, విద్యార్థులు కూడా అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామంలో విస్తృతంగా పర్యటించి జిల్లా పరిషత్ హై స్కూల్, అదే కాంపౌండ్ లో ఉన్న ప్రైమరీ స్కూల్ ,అంగన్వాడి కేంద్రం ల నిర్వహణ తీరు ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడి కేంద్రంలోని చిన్నారుల ను పలకరించారు. పౌష్టికాహారం కొరకు నిలువ చేసిన వస్తువులను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులు అమితంగా ఇష్టపడే పదార్థాలను గ్రహించి వాటిని అందచేసే విధంగా టీచర్లు కృషి చేయాలన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థుల ను పలకరించారు. పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందినాయ లేదా అని అడిగి తెలుసుకున్నారు.హై స్కూల్ లో తరగతి గది ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షల సమయం





సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలన్నారు.మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. అభ్యాసన సామర్థ్యాలను పరిశీలనకై డిజిటల్ బోధనను పరిశీలించారు.మధ్యాహ్నం భోజనం పథకం ను సందర్శించి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ఆఫీసును సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థుల నమోదు శాతం ఎట్టి పరిస్థితుల్లో తగ్గరాదని, నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలనకై గ్రామంలో పర్యటించి ఇండ్ల నిర్మాణాలను సందర్శించారు .ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. నాలుగు ఇండ్లకు విద్యుత్ తీగల సమస్య ఉన్నందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సంబంధిత వివరాలను అడిగి తెలుసుకుంటూ సమస్య లను పరిష్కరిస్తామన్నారు. అలాగే ఇసుక, కంకర, స్టీలు ధరల నియంత్రణకు సంబంధిత యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తేవాలని మండల అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నిర్ణీత సమయంలో గా నిర్మించుకుంటేనే బిల్లులు వస్తాయని లబ్ధిదారులకు తెలిపారు. కలెక్టర్ వెంట మండల అధికారులు తాసిల్దార్ ఆండాళ్ళు, ఎంపీడీవో సురేష్, ఎంఈఓ కళావతి, ఆర్. ఐ. రాజు, పంచాయతి సెక్రటరీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ గుర్తింపు ప్రక్రియ పారదర్శకంగా పాటించాలి

**వంద శాతం ఫలితాలు సాధించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల యు-డైస్ నమోదు, విద్యార్థులు, సిబ్బంది ముఖ గుర్తింపు హాజరు నమోదు నూరు శాతం అమలు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో విద్యార్థులు వివరాలు యు-డైస్ లో నమోదు, ముఖ గుర్తింపు ద్వారా విద్యార్థులు, సిబ్బంది హాజరు నమోదు, అడ్మిషన్ల పురోగతి, ఉత్తమ ఫలితాల సాధన, సౌకర్యాల కల్పన వంటి అంశాలపై జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, సంక్షేమ అధికారులు, మోడల్ ఇంటర్ కళాశాలలప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హాజరు, ప్రతి ఉపాధ్యాయుని సమయపాలన పారదర్శకంగా నమోదు చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ముఖ గుర్తింపు నమోదును నూరు శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ముఖ గుర్తింపు ప్రక్రియ వల్ల విద్యార్థుల, సిబ్బంది హాజరు నమోదులో పారదర్శకత ఉంటుందని తెలిపారు.ఇంటర్ లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత, నూరు శాతం ఫలితాలు సాధించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కల్పనలో భాగంగా లెక్చరర్లు ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధనకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 34 జూనియర్ కళాశాల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 1644 మంది, ఇంటర్ రెండో సంవత్సరంలో 1566 మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, డీఈఓ రాజేందర్, అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, మోడల్ కళాశాలల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపడాలి

**హాస్టల్ లో సదుపాయాలు బాగుండాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్**



హనుమకొండ, సెప్టెంబర్ 09 ,మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపరిచే విధంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ లష్కర్ బజార్ లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సదుపాయాలు, విద్యార్థుల



సంఖ్య, సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా ఐదు, ఆరు, ఏడు తరగతులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించేందుకు తెలుగు ఆంగ్లం గణిత పాఠ్యాంశాలను విద్యార్థులతో కలెక్టర్ చదివించారు. ఈ నెలలో నిర్వహిం



చనున్న మిడ్లెన్ టెస్ట్ కు ఏవిధంగా సన్నద్ధమవుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ ను పరిశీలించి భోజనం ఎలా ఉంటుంది, మెనూ ప్రకారం అందిస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. డార్మెట్రీ ని కూడా పరిశీలించారు. వాటర్ సమస్య ఉండగా దాని గురించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టల్లో సదుపాయాలు బాగా ఉండాలని సూచించారు. తప్పనిసరిగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, హనుమకొండ ఎంఈవో నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం గద్దెల మార్పిడిలో ఆదివాసి సంఘాలు, పెద్దలు,తలపతుల అభిప్రాయాలు తీసుకోండి

**గద్దెల నిర్మాణంకి మేము వ్యతిరేకం కాదు**

**పునరాలోచన సమావేశంకు మంత్రి సీతక్క చొరవ చూపాలి**

**తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్**

**ఏఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి డిమాండ్**



తాడ్వాయి సెప్టెంబర్ 09మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ పగిడిద రాజు, గోవిందరాజు గద్దెల నూతన నిర్మాణంకి మేము వ్యతిరేకం కాదు అని కానీ ఆ ఏర్పాటు చేసే విధానం లో ఆదివాసి సంఘాల అభిప్రాయాలు, ఆదివాసి పెద్దల అభిప్రాయాలు,వేల్పు జాతరల తలపతుల సలహాలు సూచనలు, ఎందుకు తీసుకోలేదు అని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి అరుణ్ కుమార్,ఏ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మక్క దేవర ఒక పూజారుల తో పాటు అఖండ భారత దేశం లో 101 కోయ రాజ్యాలలో 750 ఇంటి పేర్ల కి అందరి దేవర గా నాటి కోయ రాజులు కొలిచారు అని అన్నారు. అలాంటిది మీరెలా ఏక పక్ష నిర్ణయం చేశారో సమాధాన చెప్పాలి అన్నారు. గద్దెల మార్పిడిలో ఏక పక్ష నిర్ణయం వలన తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది అనేది గుర్తించాల్సి ఉంటుంది అన్నారు.1944 లో మేడారం గద్దెల మార్పిడి చేయాల్సి వచ్చినపుడు 30 కోయ గూడెల పెద్ద మనుషుల అభిప్రాయాలు నిర్ణయాల ప్రకారం మాత్రం గుడికి 50 కోట్లు రాగానే ఏక పక్ష నిర్ణయాల? అని అన్నారు.కోయల సాంప్రదాయం బయట ఆర్కిటెక్చర్ లకు ఏం తెలుస్తుంది అని బయట ఆర్కిటెక్చర్ ల డిజైన్ ఈ గుడి కి అవసరం లేదు అన్నారు.గద్దెల ఏర్పాటు దిక్కులు కి ఒక ప్రత్యేక వాస్తు పూర్వం నుండి కొనసాగుతూ వస్తుందని ప్రస్తుతం డిజైన్ లో ఆర్కిటెక్చర్ తన సొంత ఆలోచనలతో బుద్ధిజం సాంచి స్థూపం ఆనవాళ్ళు నాలుగు దిక్కులుగా ద్వారాలకు పెట్టాడు అని అన్నారు.అందులోకి హిందూ మత ఆనవాళ్ళు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం బానే ఉన్న ఇంకో 100 సంవత్సరాలు గడిచినాక ఇది కోయల ఆలయం నా బౌద్ధుల ఆలయం నా హిందువుల ఆలయం నా అనేది అర్థం కానీ పరిస్థితులు వస్తాయని అన్నారు.ప్రస్తుత ఆర్కిటెక్చర్ లో రాయి బండాని వంశం మూలం సమ్మక్క వంశం ఆనవాళ్ళు కానీ మూడవ గట్టు వంశం సారలమ్మ ఆనవాళ్ళు కానీ నాల్గవ గట్టు వంశం పగిడిద్దరాజు సనప గాని వంశం ఆనవాళ్ళు కానీ గోవిందరాజు ఆనవాళ్ళు కానీ ఎందుకు లేవు అని ప్రశ్నించారు. అంటే అభివృధి పేరిట కోయల మూలాలను మనమే నాశనం చేసుకుందామా అని ప్రశ్నించారు. ఈ విధానం వలన భవిష్యత్ లో ఈ ఆలయం కోయల నుండి చెజరటం కాయం అన్నారు. భక్తుల సౌలభ్యం అని సమ్మక్క దేవర కుడి వైపు ఉన్న భర్త పగిడిద్దరాజు గద్దెను మార్చటం పకృతి ధర్మాన్ని విస్మరించటమే అని మండిపడ్డారు.సమ్మక్క పక్కన ఉన్న భర్త పగిడిద్దరాజు గద్దెను వెనక్కు ఎలా పంపుతున్నారు అని ప్రశ్నించారు. పూర్వం కోయ పెద్దలు ఈ వాస్తు విధానం తెలువకుండా గద్దేల నిర్మాణం చేశారా అని మండిపడ్డారు.రెండవ భార్య నాగులమ్మ కి ఈ ఆర్కిటెక్చర్ లో స్థానం ఎందుకు లేదు అని సిమెంట్ కట్టడాలలో నాగులమ్మ పుట్ట బంధి అయినది అన్నారు. పూర్వం రావి చెట్టు మీద నాగు పాము కింద పుట్ట ఉండేవని అన్నారు.ఆ సహజ తత్వం తీసుకు రావాలని సమ్మక్క నాగులమ్మ కు అక్క చెల్లెలు అనే విషయం మర్చిపోయారా.అధికారులు జిల్లా కలెక్టర్ మిగతా అధికారులు అత్యుత్సాహం ప్రదర్శన చేసి ఏక పక్ష నిర్ణయాలు పోకడలు పోతే పలితం త్వరలో వస్తుంది. గతం లో జిల్లా కలెక్టర్ ల అభిప్రాయాలు వారి యొక్క ఇంటర్వ్యూ లు చూసి దేవత మహత్యం పట్ల నడిస్తే మంచిది అని సూచించారు.2018 జాతర సమయం లో అప్పటి జిల్లా కలెక్టర్ ఏక పక్ష నిర్ణయాల వలన సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వక పోవడం వారి అభిప్రాయాలు గౌరవించక పోవడం మూలంగానే హింసాత్మక సంఘటనలు జరిగాయి అని మా అస్తిత్వం దెబ్బ తింటే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. గద్దెల ఏర్పాటు లో గ్రామస్థుల,సంఘాల నిర్ణయం, కోయ వేల్పు జాతర తలపతుల నిర్ణయం అవసరం అని సమ్మక్క యావత్ కోయ జాతి సాంస్కృతిక వారసత్వ ఆస్తి అనేది మంత్రి సీతక్క గుర్తించి పునరాలోచన సమావేశం నిర్వహించి అందరి నిర్ణయాల మేరకు ఆదివాసి ల కళా ఉట్టి పడేలా గుడి నిర్మాణం కి అందరం కలిసి కృషి చేయాలని అన్నారు.లేకుంటే చూస్తూ ఆదివాసీల అస్తిత్వం నీ కళ్ళముంగట ధ్వంసం చేసుకోము అని ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

## రెండో పంటకు నష్ట పరిహారం అందించాలని మంత్రికి వినతి పత్రం

**సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క**



తాడ్వాయి సెప్టెంబర్ 09మేజర్ న్యూస్ సూర్య : మేడారం మహా జాతర సమయంలో రెండవ పంట నష్టపోతున్న రైతులందరూ కలిసి మంగళవారం మేడారంలోని ఐటీడీ ఏ గెస్ట్ హౌజ్ లో రైతు సహకార సొసైటీ చైర్మన్ పులి సంపత్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల గౌరవ అధ్యక్షులు అనంత రెడ్డి,సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ ఆధ్వర్యంలో పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క మేడారం జాతర సమయంలో మేడారం,రెడ్డి గూడెం,ఊరట్టం, కన్నెపల్లి,కొత్తూరు,నార్లపూర్,వెంగ్లాపూర్ గ్రామాలలో రెండో పంట నష్టపరిహారం అందించాలని మంత్రి సీతక్క వినతి పత్రం అందించారు.మేడారం జాతర సమయంలో భక్తుల వాహనాలు పార్కింగ్ కోసం వేయి మంది రైతు ల భూములు సుమారుగా 1500 వందల ఎకరాలు నష్ట పోతున్నట్లు తెలపగ సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే నష్ట పరిహారం కోసం రైతుల సర్వే చేసి నష్ట పరిహారం ఇవ్వాలి అని ప్రక్కన ఉన్న ములుగు కలెక్టర్ టీ ఎస్ దివాకర ను, ములుగు ఆర్డీవో ను, తాడ్వాయి తహసీల్దార్ లను ఆదేశించారు.అనంతరం రైతు సొసైటీ అధ్యక్షులు పులి సంపత్ గౌడ్,అనంత రెడ్డి లు మాట్లాడుతూ కొంతమంది బీజేపీ బిఆర్ స్ నాయకులు రైతు పేరుతో రాజకీయం చేస్తూ గతం లో రాష్ట్రము అధికారం లో ఉండి స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి అని రాజకీయ పబ్బం గడుపు కోవడం కోసమే త్వరలో సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ జడ్పీ చైర్పర్సన్,మంత్రులు ఈ ప్రాంతం వాళ్ళు ఉండి ఏం చేసారో ప్రజలు గమనించాలి.జాతర కు చరిత్ర లో ఉహించని స్థాయిలో మేడారం మాస్టర్ ప్లాన్ 236.2 కోట్ల రూపాయలు మంత్రి సీతక్క మంజూరు చేస్తే ఓర్వలేక జాతర ప్రాచుర్యం దెబ్బ తినేల వ్యవహరిస్తున్నారన్నారు.నాయకుల విధానం ప్రజలు గమనిస్తూన్నారు.బిఆర్ ఎస్ ప్రభుత్వం మేడారం ప్రాంతం కు చేసింది శూన్యం దేవుళ్ళ పేరుతో రాజకీయం చేసే వాళ్ళు నాశనం అయినట్లు చరిత్ర లో ఉంది అని గుడి అభివృద్ధి వేరు,రైతులకు నష్టపరిహారం విషయం వేరు అని రైతు పేరుతో రాజకీయం చేసేవాళ్ళు మంత్రి కి లేదా కలెక్టర్ కు దరఖాస్తు ఇవ్వకుండా స్థానిక ఎన్నికల లో ప్రచారంల రాజకీయం చేయడం సిగ్గు చేటు అని మంత్రి సీతక్క గారిని ఇబ్బందులు చేస్తే ఊరుకోం అని గత ప్రభుత్వంలో బాబు రెడ్డి కి సంబందించిన భూమి ప్రభుత్వం బలవంతం గా గుంజుకొని ఎలాంటి నష్టపరిహారం ఇవ్వనప్పుడు ఏం చేసారో చెప్పాలి అని అన్నారు. రైతులకు న్యాయం చేసేది కాంగ్రెస్ మాత్రమేనని నష్టపోయే రైతులతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లోఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పీరీల వెంకన్న, మండల బ్లాక్ అధ్యక్షులు ముజాఫర్,జంగా వెంకటేష్,చెర్ప వీరమోహన్ రావు,రాజయ్య, బాపురెడ్డి ,పోడెం బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాళోజి జయంతి, తెలుగు భాష దినోత్సవం

ఏటూరునాగారం, సెప్టెంబర్09( మేజర్ న్యూస్ సూర్య ): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంగళవారం కాళోజీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవ0 తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్,డి. నవీన్ అధ్యక్షత వహించి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాళోజి జీవిత విశేషాలు విద్యార్థులకు వివరించారు. తెలుగు విభాగ అధిపతి కె. సంపత్ మాట్లాడుతూ తెలంగాణ యాస, భాష, తెలంగాణ అస్తిత్వం కోసం కృషి చేసిన మహానుభావుడు కాళోజి అని కొనియాడారు. కాళోజి కొన్ని కవితలను విద్యార్థులకు వినిపించారు. ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ సి హెచ్. వెంకటయ్య మాట్లాడుతూ కాళోజి నా గొడవ సంపుటి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవా ట్రస్ట్ వారి సహకారంతో'ప్రస్తుతం మనం అనుసరించే నడవడిక మన భవిష్యత్తును నిర్దేశిస్తుంది అనే అంశం పై వ్యాసరచన పోటీని తెలుగు , ఆంగ్లంలో విద్యార్థులకు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో అధ్యాపక బృందం ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్, పి. జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, రమేష్, జీవవేణి, రాజశేఖర్, శ్రీధర్, భావన, భాస్కర్, భారతి, శ్రీకాంత్ ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గల్లీ.. గల్లీకి రోడ్డు



**రోడ్డు సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం సిద్ధం**

**రోడ్డు నిర్మాణ పనులకు అత్యధిక ప్రాధాన్యత**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 9 (మేజర్ న్యూస్): గ్రామీణ ప్రాంతాలతో పాటు జిల్లా మండల కేంద్రాలలో రోడ్డు నిర్మాణ పనులు చేపటడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 163 నుండి మదనపల్లి క్రాస్ రోడ్డు వరకు నాలుగు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్డు వెడల్పు, డివైడర్, సెంటర్ లైటింగ్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయడమే కాకుండా ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని వివరించారు. ఇప్పటికే జిల్లా కేంద్రం నుండి పలు గ్రామాలకు వెళ్లే రహదారులను విస్తరించి పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. బతుకమ్మ పండుగ వరకు రోడ్డు పనులను, నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీ రాజ్ ఈఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు కళా, క్రీడా రంగాల్లో రాణించాలి



**ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్**

**రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీలకు ఎంపికైన విద్యార్థికి ఘన సన్మానం**

గణపురం రూరల్ సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు చదువుతోపాటు కళలు, క్రీడా రంగాల్లోనూ రాణించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన కళా ఉత్సవం 2025-26 పోటీల్లో గణపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి జగదీశ్వర్ క్లాసికల్ డ్యాన్స్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ చూపి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు సాధించేందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు కోసరి సరిత, గణిత ఉపాధ్యాయుడు రాంబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, రమేష్, శ్రీనివాస్, హేమలత, దేవేందర్, ముస్తాఖ్ తదితరులు ఉన్నారు.



## కాళోజి నారాయణ ఆశయాలను కొనసాగించాలి



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 9 (మేజర్ న్యూస్): కాళోజి నారాయణ జయంతి సందర్భంగా ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు కాళోజి నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణ తెలుగు సాహిత్యంలో, ప్రజా ఉద్యమాలలో చేసిన కృషి విశేషమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజ్ కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మహేష్ బాబు, ఇతర సిబ్బంది పాల్గొని కాళోజి నారాయణకి నివాళులు అర్పించారు.

## ఘనంగా కాళోజి జయంతి

గీసుగొండ సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య) ప్రజా కవి కాళోజి జయంతి 16వ డివిజన్ ధర్మారం ఎస్.ఎస్ డిగ్రీ కళాశాలలో జరిగింది.కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు(దూర విద్యా అధ్యయనం కేంద్రం కో ఆర్డినేటర్ ) శ్రీకాంత్ కాళోజి చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళి అర్పించారు.అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ పుటుక నీది, చావు నీది అని కాళోజి అన్న మాటలను గుర్తు చేశారు.అంతే కాకుండా స్వరాష్ట్ర సాధన కోసమే తన కవిత్వంతో ఉత్తేజపరిచారని అన్నారు.కార్యక్రమలో అధ్యాపకులు రాజమౌళి,పద్మ, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



మల్హర్, సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల 33కేవి లైన్ మరమ్మతులు, లైన్ కింద ఉన్న చెట్లు నరికివేత కారణంగా నేడు బుధవారం ఉదయం 9-00 గంటల నుండి మద్యాహ్నం 2-00 గంటల వరకు మండలంలోని తాడిచెర్ల, పెద్దతూండ్ల, మల్లారం, ఏఎమ్మార్ సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలకు మహర్దశ

## పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## వెలిశాలలో నూతన గ్రామపంచాయతీ భవనం

## ప్రారంభించిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



టేకుమట్ల సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మారుమూల గ్రామాలలో అనేక మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి చేయడంతో మారుమూల గ్రామాలకు మహర్దశ వచ్చిందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని అంకుషాపూర్ నుండి సుబ్బక్కపల్లి వరకు 10 లక్షలు, రామకృష్ణాపూర్ (టి) ఆర్ అండ్ బి రోడ్డు నుండి అంకుశాపూర్ 10 లక్షలు, రామకృష్ణాపూర్( టీ )నుండి వ్యవసాయ పంట పొలాలకు వెళ్లే రోడ్డుకు కోటి రూపాయల తో, శంకుస్థాపనలు, వెలిశాల గ్రామంలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, మారుమూల పల్లెలో నెలకున్న అనేక మౌలిక వసతులను, అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తున్నారని, విద్యా వైద్య రంగాలకు ప్రత్యేక చొరవ చూపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మారుమూల గ్రామాలలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, మారుమూల గ్రామాల్లో స్వయం సహాయక బృందాలలో పనిచేస్తున్న మహిళల కోసం భవనాలను మంజూరు ఇస్తామని ఆయన అన్నారు. అభివృద్ధిని, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే విజయలక్ష్మి, ఎంపీడీవో పనస అనిత, పి ఆర్ డి ఈ రవికుమార్, ఏఈ మానసిరెడ్డి, ఎంపీ ఓ సురేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ (ఐతు )మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, దొంతుల శ్రీనివాస్, తోట గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొయ్యల చిరంజీవి, కూర వెంకట రాజిరెడ్డి, వంగ నరేష్, నారాయణరావు, జంగపల్లి సారయ్య, బండ రగోతం రెడ్డి, ఉమ్మడి చిట్యాల మండలం మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ అంకుషాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం ఓదెలు, కాంగ్రెస్ పార్టీ రామకృష్ణాపూర్ (టి ) గ్రామ శాఖ అధ్యక్షులు కొడగాని నవీన్, నూనెటి రమేష్, నాన వే ణ రాజు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# రక్తదానంతో ప్రాణదాతలు కావాలి





చిట్యాల, సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్: రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్త దానముతో ముందుకు రావాలని ఎస్సై శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన సకినాల కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి జన్మదినాన్ని పురస్కరించుకొని కైలాపూర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సహకారంతో పాఠశాల ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎస్ఐ శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ రక్తదానం ఓ జీవితాన్ని కాపాడే పుణ్య కార్యం అన్నారు. ఆపద కాలంలో దాతలు ఇచ్చినటువంటి రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ, నాయకులు పువ్వాటి వెంకన్న, చింతల సుమన్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ అక్షయ్, స్టాఫ్ నర్స్ సౌజన్య, రాజ్ కుమా ర్, ఆకాష్, ల్యాబ్ టెక్నీషియన్స్ శ్రీకాంత్, సంధ్య, సంతోష్, రాజేందర్ నిర్వాహకులు చింతల మహేందర్, సకినాల రాకేష్, వేములు రాజు, వేముల హరీష్, బోయినీ అజయ్, బుదారపు రవీందర్, చింతల తిరుపతి, సకినాల కిరణ్, ప్రభాకర్ తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.

# మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి

## మంత్రి సీతక్క వెల్లడి

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 9 (మేజర్ న్యూస్): మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను చేపడుతోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీ హబ్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్ హెచ్ జి మహిళలు, మహిళా పరిశ్రామికవేత్తలకు ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ పెర్ఫార్మెన్స్ స్కీమ్) ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా పరిపుష్టం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళాశక్తి లో బాగంగా ఎన్నో ప్రోత్సాహకాలు ఇస్తోందన్నారు. దానిలో భాగంగానే వీ హబ్ మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. వీ హబ్ ఇంప్లిమెంట్ చేస్తున్న రామ్ ప్రోగ్రాం ను సద్వినియోగం చేసుకొని మహిళలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., వీ హబ్ సిఈఓ సీత పళ్ళచోళ్ళ, అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు, మహిళా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. వరల్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు, ఎంఎస్ఎంఈ లకు బిజినెస్ యక్షలరేషన్ సపోర్ట్ అందనుంది. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాం లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని వీ హబ్ సిఈఓ సీత పళ్ళచోళ్ళ తెలిపారు. దీనిలో




భాగంగా టెక్స్టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, మాన్యుఫాక్చరింగ్, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్, డైవర్సిఫికేషన్, బ్రాండింగ్ మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతు అందనుంది అని వీ హబ్ సోషల్ ఇంపాక్ట్, ఎంట్రప్రెన్యూషిప్ విభాగం డైరెక్టర్ జాహిద్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఊహ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఈ ప్రోగ్రాం పైన అవగాహన కల్పించి వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ, డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, ప్రాజెక్ట్ మేనేజర్ తాజ్దర్, గురు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, మునీష్, సౌమ్య, జీ.ఎం. ఇండస్ట్రీస్ సిద్ధార్థ రెడ్డి, అడిషనల్ డి ర్ డిఓ శ్రీనివాస్, డిపిఎంలు, పాల్గొన్నారు.





# ఏఐటియుసి పోరాట ఫలితంగా, భవణ నిర్మాణ సంక్షేమ బోర్డులో పెరిగిన పరిహారాలు

## ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు పోలం కొండయ్య, జంపాల ప్రభాకర్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 9 (మేజర్ న్యూస్): తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ములుగు జిల్లా కమిటీ సమావేశము ములుగు జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో మంగళవారం జిల్లా అధ్యక్షులు పోలం కొండయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా 2009 లో భవణ నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాంటి సంక్షేమ బోర్డులో సభ్యులు గా నమోదు అయిన కార్మికులకు సంబంధించిన వివాహాలకు, ప్రసూతికి 30 వేల చొప్పున, నార్మల్ డెత్ కు రూ 1,30,000, లు, ప్రమాద మరణానికి 6,30,000 చొప్పున అందిస్తున్నారు. ఆది కూడా అనేక పోరాటాల ఫలితంగా వస్తున్నాయని అన్నారు. కార్మికుడు చనిపోతే ప్రస్తుతం చెల్లిస్తున్న పరిహారాలు ఇప్పుడు ఉన్న పరిస్థితులకు సరిపోయే పరిస్థితులు లేనందున పరిహారాలు పెంచాలని ఏఐటియుసి అనుబంధ భవణ నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అనేక రకాలుగా మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిన ఫలితంగా సహజ మరణానికి 2,30,000లుగా, ప్రమాధ మరణాలకు 10,30,000 లకు పెంచడం జరిగినది.




అంధుకు ప్రభుత్వాలకు క్రుతజ్ఞతలు తెలియజేశారు. వివాహనికి, ప్రసూతికి కూడ లక్షావెయ్యి నూటాపధహారు రూపాయలకు పెంచాలని,సహజ మరణానికి కూడా రూ 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. దానితోపాటు సభ్యులు గా నమోదు కావడానికి వయస్సు 60, ఏండ్లు కటాఫ్ కాకుండా 75 ఏండ్ల వరుకూ అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేందర్, కోశాధికారి సామల దేవేందర్, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, సీనియర్ నాయకులు ఇంజం కొమురయ్య, బుర్రి క్రాంతి, ఇండ్ల లక్ష్మినారాయణ, గ్రామ పంచా యతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుడిమె సదయ్య పాల్గొన్నారు

## ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టాలి

- ప్రజా ప్రభుత్వం పై ప్రజల దీవెనలుండాలి
- కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల పేదల అభివృద్ధి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- రెండు కోట్ల యాభై ఐదు లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**మొగుళ్లపల్లి , సెప్టెంబర్ 09 ,మేజర్ న్యూస్ సూర్య:** రాష్ట్రంలోని అన్ని వర్గాల పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం నుండి చిట్యాల మండలం జూకల్లుకు,ఇస్సిపేట నుండి చింతలపల్లి, ఇస్సిపేట నుండి వాగోడ్డుపల్లి గ్రామాల లింకు రోడ్ల అభివృద్ధికి రెండు కోట్ల యాభై ఐదు లక్షలతో కొత్తగా నిర్మించే రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అంది అభివృద్ధి చెందడం జరుగుతుందని చెప్పారు.గతంలో పాలించిన పాలకులు ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు కుతంత్రాలకు పాల్పడిన ప్రజల గుండెల్లో కాంగ్రెస్ నిండుగా ఉండిపోయిందని చెప్పారు.ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఉండాలని ఎమ్మెల్యే కోరారు. పేదలకు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు,రైతులకు రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు, సబ్సిడీపై గ్యాస్,సన్న బియ్యం పంపిణీ,భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజల కోసం చేపట్టి ప్రభుత్వం పనిచేస్తూ ముందుకు పోతుంటే ప్రతిపక్షాలు చూస్తూ ఓర్వలేక పోతున్నాయని వాళ్లకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు,తహసిల్దార్ సునీత,ఎంపీడీవో సురేందర్ గౌడ్, పంచాయతీరాజ్ ఆఫీసర్లు రవికుమార్,నరేష్,చిట్యాల ఏఎంసి వైస్ చైర్మన్ రఫీ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్,మండల పార్టీ ప్రెసిడెంట్ కుమార్,ప్రధాన కార్యదర్శి రాము,మాజీ సొసైటీ చైర్మన్లు భక్తి రెడ్డి,లింగారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రాజు, మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## కాళోజీ బతుకంతా తెలంగాణ కోసమే

**- తహశీల్దార్ సిహెచ్. నాగరాజు**





**బయ్యారం, తెలంగాణ మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 9.** ప్రజాకవి,స్వాతంత్ర్య సమరయోధుడు,పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా బయ్యారం మండల తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సిహెచ్.నాగరాజు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతు ప్రజాపక్షాన నిలిచి ధిక్కారమే జీవితంగా స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన మానవతావాది కాళోజీ అని కొనియాడారు.బతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజీ అంటూ నాగరాజు కీర్తించారు.కాళోజీ స్ఫూర్తి కొనసాగే దిశగా ఆయన జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా నాటి ప్రభుత్వం ప్రకటించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సందీప్,సీనియర్ అసిస్టెంట్ వెంకన్న,జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ,చిరంజీవి, శ్రీ వాస్తవ, సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యం

**- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలం, జె.తొర్రురు గ్రామంలో నాలుగేళ్లుగా చెరువులో నీరు నిల్వ లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల చెరువు మత్తడి బలహీనపడటంతో నీరు ఆగకపోవడం, చెరువు ఉపయోగం లేకపోవడం జరిగింది.ఇటీవల ఇర్రిగేషన్ శాఖ ఓ&యం నిధుల కింద రూ.17 లక్షలతో మత్తడి మరమ్మతు పనులు పూర్తి అయ్యాయి.ఈ క్రమంలో 4యల్ కెనాల్ నుండి నల్లకుంట మీదుగా వచ్చిన నీరు జె.తొర్రురు చెరువులోకి చేరి ఈరోజు మొదటిసారిగా నిల్వ అయ్యింది.దీంతో చెరువు మత్తడి పూడికతో నిండిపోయి పునరుజ్జీవం పొందింది.గ్రామస్థుల ఆహ్వానం మేరకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మంగళవారం చెరువును సం దర్శించి మత్తడి మరమ్మత్తు పనులను ప్రత్యక్షంగా పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడుతూ చెరువులు బలపడితేనే గ్రామాల వ్యవసాయం, పశుపోషణలు చక్కగా సాగుతా యని, చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రజలు సైతం సంరక్షణలో భాగస్వామ్యం కావాలని,ఈ నీటితో సాగు సౌకర్యం కలుగుతుందని, పశువులకు తాగునీరు లభిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మార్కెట్ చైర్మన్ లావుడ్యా మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మార్కెట్ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి, మండల నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ పాలకుర్తి సొసైటీ చైర్మన్ వీరమనేని యకాంతరావు, భాస్కర్, మహ్మద్ మదార్, మైసయ్యా, గౌనె కార్తీక్, లోంకా శ్రీనివాస్, భాస్కర్, నాయకులు, పాల్గొన్నారు.



## ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య)** హైదరాబాదులో ఈనెల 19, 20, 21 తేదీల్లో నిర్వహించే ఫోటో ఎక్స్పో పోస్టర్ ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాలకుర్తి మండల కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫోటో ఎక్స్పో లతో ఫోటోగ్రాఫర్లకు నైపుణ్యాలు పెరుగుతాయని, కాలానికి అనుగుణంగా మారుతున్న నైపుణ్యాలను అందిపుచ్చుకొని ఫోటోగ్రాఫర్ గా రాణించాలని ఆకాంక్షించారు. అంకితభావం, క్రమశిక్షణ, నైపుణ్యాలు కలిగిన ఫోటోగ్రాఫర్లకు ఈ రంగంలో మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ ఎక్స్పోలో పాల్గొని నూతనంగా వస్తున్న ఆవిష్కరణలు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదార్,మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు రాపోలు రాంబాబు, ఉపాధ్యక్షులు గుడికందుల నరేష్, గౌరవ అధ్యక్షులు ఎడవెల్లి వెంకన్న, సీనియర్ ఫోటోగ్రాఫర్లు బొమ్మగాని ప్రదీప్, వర్ధమాన్ శ్రీనివాస్, రమణ, సురేష్, శివ ప్రసాద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ బోధనతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం



## - మండల విద్యాధికారి కాలేరు యాదగిరి

**కేసముద్రం,సెప్టెంబర్ 9:** ఏ ఐ బోధనతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. మంగళవారం నిర్వహించిన తాళ్ళపూసపల్లి స్కూల్ కాంప్లెక్ సమావేశంలో కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు ఏఐపై అవగాహన కల్పించారు. సమావేశాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ..అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఏ ఐ ద్వారా విద్యా బోధన చేయడం ద్వారా విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల్లో విప్లవాత్మక మైన మార్పులు వస్తాయని అన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయ చేతిలో ఉందని అన్నారు. ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని ఎంఈఓ కాలేరు యాదగిరి అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి గోపాల శ్రీధర్ మాట్లాడుతూ.. చదువులో కేసముద్రం మండలాన్ని జిల్లాలో అగ్రగామిగా నిలుపుటకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు సమాజంలో చక్కని గుర్తింపు లభిస్తుందని గోపాల శ్రీధర్ పేర్కొన్నారు. రిసోర్స్ పర్సన్ ఎన్నం భాస్కర్ మాట్లాడుతూ... ఏ ఐ బోధనతో విద్యార్థులు ఆకర్షితులై చదువుపై మరింత మక్కువ చూపే అవకాశం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆర్పీ ఎన్నం భాస్కర్ ఉపాధ్యాయు లకు ఏ ఐ టూల్స్ అయిన జి కంప్రెస్, ఏ ఐ ఎక్సెల్ , తెలంగాణ కోడ్ మిత్ర, ఎడ్యు యాక్టివ్ తదితర యాప్ లను ఉపయోగించి విద్యార్థులకు ఏవిధంగా బోధించాలో వివరించారు. ఏ ఐ టూల్స్ఉపయోగించి విద్యార్థులను బోధనవైపు ఆకర్షితులు చేయవచ్చని, డ్రాప్ ఔట్స్ తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీఆర్పీ నేరెళ్ల పద్మతో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వట్నాల సత్యనారాయణ, నాగనబోయిన వెంకటేశ్వర్లు, బాణాల ప్రమీల, ఓమ సంతోష్, గట్టు కోటేశ్వర్, షేక్ రఫీ పాషా, రామారావు, శ్రీధర్ స్వామి,ఏ.కరుణ,సువర్ణ, సరిత , శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



**కేసముద్రం, సెప్టెంబర్ 9:** ప్రజాకవి కాళోజి నారాయణ రావు జయంతి పురస్కరించు కొని మంగళవారం కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ నందు పాఠశాల ప్రధానోపాధ్యా యులు బందెల రాజు ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కు డ్రాయింగ్, వ్యాస రచన, 50 మంది తెలంగాణ కవుల చిత్ర పటాలను ప్రదర్శించి వారి రచనలు విద్యార్థులచే పరిచయం చేయడంతో పాటు క్విజ్, ఉపన్యాసం, పద్యాల పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ గతంలో తెలంగాణ యాసను ఈసడించు కోవడం జరిగిందని, ఇలాంటి సందర్భంలో కాళోజి లాంటి మహనీయులు మన తెలంగాణ యాస భాష లను, మన మాండలికాలను కాపాడుకోవాలని చెప్పి తెలంగాణ వ్యాప్తంగా నాగొడవ లాంటి రచన లతో ఉత్తేజ పరిచినట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ భావి పౌరులు అయిన మీరు చిన్నపటి నుండే బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగు ఉపాధ్యా యులు అగుర్తి సురేష్, సంపంగి లక్ష్మికుమారి, చారాల సత్యనారాయణ, ఉపాధ్యాయులు గంగుల శ్రీనివాస్, ముదిగిరి సదయ్య, నర్సింహ రెడ్డి, కుమారస్వామి, కృష్ణవేణి, మధు, యాదగిరి, మదన్మోహన్,శ్రీనివాసులు, బోల్లెద్దు చందర్, భద్రాసింగ్, శ్రీవిద్య, శ్రీనివాస్, పీ.డీ డాక్టర్ కొమ్ము రాజేందర్,జ్యోతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.




# మండల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల నూతన కార్యవర్గం




**పాలకుర్తి సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య)** తెలంగాణ గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ పాలకుర్తి మండల నూతన కార్యవర్గాన్ని పాలకుర్తి మండల కేంద్రం లో జరిగిన సమావేశం లో కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక పాలకుర్తి మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య సారథ్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జి. చంద్రభాను, ప్రధానకార్యదర్శి రవికుమార్ సమక్షంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. మండల కమిటీ నూతన అధ్యక్షులుగా యన్.దేవేందర్, జనరల్ సెక్రటరీగా డా? కందికట్ల వెంకటేశం ల ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శు లు మాట్లాడుమా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, అలాగే ఉపాధ్యాయుల సమస్యల సాధనకు తమవంతు కృషి చేస్తామని తెలయజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయురాలు పి.శోభారాణి,ఐ.శైలజ,రమేష్,అంజయ్య,టీ.నరేందర్ రమేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులు



**గూడూరు సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య)** మండలంలోని కొంగరి గిద్ద గిరిజన ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య ఉపాధ్యాయులు నాగేశ్వరరావు లు తమ పాఠశాలలోని విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా పౌష్టికాహారం అందిస్తూ విద్యార్థులను కంటికి రెప్పలా చూసుకుంటూ విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో ప్రావిణ్యత పొందేలా విద్యను అందిస్తూ తీర్చిదిద్దుతున్నారు.

# స్నేహితుడి కుటుంబానికి రూ 20 వేల ఆర్థిక సహాయం



**పాలకుర్తి సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పన్నీరు నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించగా 1997-98 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన తోటి స్నేహితులు అతని కుటుంబ సభ్యులకు పరామర్శించి, రూ 20వేల ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి పన్నీరు వెంకన్న, స్నేహితులు ఇండ్ల సునీత, ము ముత్తోజు రాజు, సలేంద్ర సోమన్న, బెల్లి యుగేందర్, కమ్మ గాని మధు, కమ్మగాని అశోక్, ఆవిరినేని పోతనరావు, పెద్దూరి ఎలేందర్, ఎండి మాషుక్, కమ్మగాని కుమార్, యాకూబ్ నాయక్, నాయిని కరుణాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

- ఘనంగా ఉపాధ్యాయులకు సత్కారం
- ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందచేసిన క్లబ్ సభ్యులు



**పాలకుర్తి సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో డా. శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యాబుద్ధులను బోధించే ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు. ఈరోజు మీరు చేసే కృషి రేపటి మీ విజయానికి నాంది. ప్రతి పిల్లవాడిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా తీర్చిదిద్దే క్రమంలో ఉపాధ్యాయుల కృషి అచించలమైనది అని ప్రశంసించారు. అలాగే ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి కలను కార్యరూపంలోకి తేవాలంటే క్రమశిక్షణ, కృషి, పట్టుదల తప్పనిసరి. మీరు పొందే ప్రతి జ్ఞానం మీ జీవితానికి వెలుగురశ్మి అవుతుంది. ఈ రోజు మీరు వేసే ప్రతి చిన్న అడుగు రేపటి మహత్తర విజయానికి బాటలు వేస్తుంది అని ఉత్తేజపరిచారు. క్లబ్ అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన గొప్ప నాయకుడు, మహనీయ ఉపాధ్యాయుడు. ఆయన స్ఫూర్తితోనే ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం గర్వకారణం అని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి



ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రియమైన పిల్లలారా, మీలో ప్రతి ఒక్కరికి ప్రత్యేక ప్రతిభ ఉంది. గురువులు చూపిన మార్గంలో నడుస్తూ క్రమశిక్షణ, కష్టపడి చదివే మనసు, లక్ష్య సాధన పట్ల అంకితభావం కలిగితే మీరు తప్పకుండా విజయశిఖరాలు అధిరోహిస్తారు. మీరు రేపటి నాయకులు, మీ విజయమే దేశానికి గౌరవం. జ్ఞానం తోడు, మంచి ఆచరణ తోడు ఉంటే మీరు సమాజానికి ఆదర్శమూర్తులుగా నిలుస్తారు అని ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో జరిగిన యూనిట్ టెస్ట్%-%1 పరీక్షల్లో ప్రతి తరగతి నుండి ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. అలాగే డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా స్కూల్ బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ శీల చంద్రశేఖర్, పి.ఆర్సి పల్లెపాటి జైపాల్ రావు, పి.జెడ్.సి నంగునూరి రవీందర్, క్లబ్ కోశాధికారి పబ్బా సంతోష్, క్లబ్ నాయకులు పన్నీరు సారంగపాణి, నాగమల్ల సోమేశ్వర్, అబ్బాస్ అలీ, రాపాక ఉదయ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కాలోజీ జయంతి వేడుకలు



**కేసముద్రం, సెప్టెంబర్ 9:** కాలోజీ నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ కాలోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..కాలోజీ కవిత్వం, ఆయన సాహిత్య స్ఫూర్తి, సమాజంపై చూపిన ప్రభావం గురించి వివరించారు. నా గొడవ పేరుతో సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా స్పందించిన వ్యక్తి కాళోజీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

**కేసముద్రం విలేజ్ లో...**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ కాలోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గుండు సురేందర్ మాట్లాడుతూ.. పుట్టుక నీది చావు నీది కానీ నీ బ్రతుకంతా దేశానిది అని ఎలుగెత్తి చాటిన మహనీయుడు కాలోజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య, అప్పాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ మావో 49వ వర్ధంతి సందర్భంగా విప్లవ జోహార్లు

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, సెప్టెంబర్ 9.** బయ్యారం మండలం కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ మావో 49వ వర్ధంతి సందర్భంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ మావో నాయకత్వంలో 1949లో రిపబ్లిక్ చైనా కమ్యూనిస్టు పార్టీని నిర్మించి షాంకైషేక్, కుమింగ్ టాప్ భూస్వామ్యవాదులకు వ్యతిరేకంగా సన్ యెట్ సేన్ కూటమి ఏర్పాటు చేశాడన్నారు. గొరిల్లా సైన్యం ద్వారా రెండు లక్షల సైన్యం, ఎర్రసైన్యంతో లాంగ్ మార్చ్ చేసి సామ్రాజ్యవాదుల నుండి దేశాన్ని విముక్తి గావించాడని ఆయన అన్నారు. భౌగోళికంగా మన దేశం కూడా చైనాకీ సరూప్యమైన భౌతిక పరిస్థితులు ఉంటాయని, దానికి అనుగుణంగా మన దేశంలో కూడా చైనా తరహా పరిస్థితులకు అనుగుణంగా అనుభవించడం ద్వారా సామాజికంగా, సాంఘికంగా, రాజకీయంగా మార్పులు తీసుకురావడం ద్వారానే ప్రజలకు విముక్తి కలుగుతుందని ఆయన అన్నారు. కామ్రేడ్ మావో చైనాలో భూ పంపిణీ చేసి వ్యవసాయాన్ని మరింతగా అభివృద్ధి చేశాడని ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచాడన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్ ,ఏపూరి వీరభద్రం, కొదమూరు నాగేశ్వరరావు, రమేష్, ఐలయ్య, శేషు, శంకర్, మురళి, సుధాకర్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ సుష్మ రాజ్ గోపాల్ గౌడ్ కుటుంబానికి పరామర్శ

- గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్



**కేసముద్రం, సెప్టెంబర్ 9:** నెల్లికుదురు మండలం బొడ్లాడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ మండ సుష్మ రాజగోపాల్ గౌడ్ తండ్రి విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి జలగం వెంకన్న మృతి చెందగా విషయం తెలుసుకున్న సీపీఎం రాష్ట్ర నాయకులు భిక్షమయ్య గౌడ్ దంపతులు, గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మంగళవారం మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వెంకన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుం టూ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేసి, సుష్మ రాజగోపాల్ గౌడ్ కు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈపరామర్శలో వీరితో పాటు మాజీ సర్పంచ్ నరేందర్ ఉన్నారు.

# అనారోగ్యంతో యువకుడి మృతి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 09(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని కొప్పూరు గ్రామానికి చెందిన కొయ్యడ వినయ్ (36) అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు సోమవారం అర్ధరాత్రి ఆరోగ్యం పూర్తిగా క్షీణించి మృత్యువాత పడ్డాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వినయ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సూర్య

బుధవారం 10 సెప్టెంబర్ 2025

# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు





**జనగామ టౌన్ సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య** కాళోజీ నారాయణ గారి జయంతి సందర్భంగా వైష్ణవి పాఠశాల యాజమాన్యం తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శ్రీవిద్య మేడం శ్రీధర్ సార్ మరియు ఏజీఎం పద్మాకర్ మరియు కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు మరియు ప్రధానోపాధ్యాయులు సురేంద్రనాథ్ డీన్ సంతోష్ సి ఇంచార్జ్ సాధన మేడం మాట్లాడుతూ కాళోజి శ్రమ వారి త్యాగాన్ని విద్యార్థులకు వివరిస్తూ తెలుగు భాష యొక్క గొప్పదనాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు బోధనా ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు తెలుగు భాషా గొప్పదనాన్ని తెలియజేశారు. అందులో భాగంగా విద్యార్థులందరూ కూడా పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సామెతలు, కథలు తెలంగాణ మాండలిక భాష సంభాషణ ,కథలు, జాతీయాలను, కవితలు, పాటలు నాట్యం ,తెలంగాణ సాంస్కృతిక నృత్యము మొదలైన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. వైష్ణవి ఉన్నత పాఠశాల యాజమాన్యం విద్యార్థులలో సాంఘిక సాంస్కృతిక నైపుణ్యాలను పెంపొందించడంకోసం పాఠశాలలో అనేక రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ పిల్లల్లో చైతన్యాన్ని సాంప్రదాయక విలువలను పెంపొందించడానికి కృషి చేస్తున్నారు. ఇందులో పాల్గొన్న వాళ్లు పాఠశాల విద్యార్థులు యజమాన్యం.

# హైస్కూల్ కు ఆంఫీల్ ఫైర్ స్పీకర్ బహుకరణ



**కేసముద్రం,సెప్టెంబర్ 9:** కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ కు మంగళవారం బొట్టు రమేష్ ఆంఫీల్ ఫైర్ స్పీకర్ ను అందజేసి తన సేవాగుణాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బొట్టు రమేష్ మాట్లాడుతూ. ఇది విద్యార్థులకు, ఉపాధ్యా యులకు ఉపయోగ కరంగా ఉంటుందని, ముఖ్యంగా పాఠశాల కార్యక్రమాలు, సమావేశాలు, ప్రదర్శనలు, ఇతర కార్యక్రమాలలో ఉపయోగపడుతుందని అన్నారు. ఇది పాఠశాల అభివృద్ధికి ఎంతో సహాయపడుతుందని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలిసి ఆంఫీల్ ఫైర్ స్పీకర్ ను బహుకరించినందుకు బొట్టు రమేష్ ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే





**జనగామ టౌన్ సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య** మద్దూర్ మండలం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన ఏలూరి బాలవ్వ కుమారుడు ఏలూరి సాయిరాం ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందారు. మంగళవారం విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అక్కడికి చేరుకొని సాయిరాం చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

# లంబాడీల జోలికొస్తే ఊరుకోము



**తరిగొప్పుల సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య** ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే బంజారాల శాంతిరాలికి బయలుదేరిన లంబాడ సంఘం నాయకులు మంగళవారం రోజున తరిగొప్పుల మండలంలో వివిధ తండాలకు సంబంధించిన గిరిజన లంబాడి జిల్లా కో.కన్వీనర్ బానోతు రామకోటి నాయక్ మరియు బుక్య జూంలాల్ నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే శాంతియుత రాలికి మద్దతుగా స్థానిక తరిగొప్పుల చౌరస్తాలో వారు మాట్లాడుతూ షెడ్యూల్ తెగల నుండి వేరు చేయాలని కుట్రను వెనక్కి తీసుకోవాలని ఈ విషయమై గిరిజన లంబాడా బంజారా బిడ్డలందరూ ఒకే తాటిపై రావాలని ఈ కుట్ర చేస్తున్న వారిపై రాజ్య ద్రోహం కేసు పెట్టి వారిని జైలుకు పంపాలని గిరిజనులకు రావలసిన సంక్షేమ పథకాల గురించి తండాలలో వివరించి వారికి రావాల్సిన ఫలాలు వారు పొందాలని ఎవరైతే లంబాడీలను గిరిజన రిజర్వేషన్ నుంచి ఎవరైతే తొలగించాలని చూస్తున్నారు వారు తొందరగా సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ వాపస్ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు అనంతరం స్లొగన్స్ ఇచ్చుకుంటూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే బంజారాల శాంతి ర్యాలీకీ బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో భూక్య జూంలాల్ నాయక్ మూడవత్ రాజు నాయక్ ధరావత్ లక్ష్మణ్ నాయక్ భూక్యా రవి నాయక్ జాటోత్ భీమ్ సింగ్ నాయక్ బానోతు సోమ్లా నాయక్ ముఖ్య రాజశేఖర్ బానోతు అంజయ్య మోహన్ బుక్య శివరాం లావుడియా ఫుల్ సింగ్ నాయక్ మాన్సింగ్ నాయక్ రాంచందర్ నాయక్ తదితరులు శాంతిరాలికి బయలుదేరి వెళ్లారు.

# పోచన్నపేట గ్రామశాఖ అధ్యక్షుని మాతృ వియోగం

## - మండల కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**బచ్చన్నపేట సెప్టెంబర్ 09మేజర్ న్యూస్ (సూర్య)** బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీధర్ మాతృమూర్తి మృతి చెందగా వారి పార్థివ దేహానికి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచి మనోధైర్యాన్ని నింపారు. ఈ సమాచారాన్ని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డికి తెలియజేయడం జరిగిందని, వారు రెండు మూడు రోజులలో పరామర్శించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ,నల్లగోని బాలకిషన్, జంగిటివిద్యనాథ్, గుర్రపు బాలరాజు, చెరుకూరి శీను, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు మహాత్మ చారి, నల్ల మహేందర్, దసరాపు నరేష్, బొట్టు గణేష్, బాబు ,నర్సిరెడ్డి, పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**చెన్నారావుపేట సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య** మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీ నందు కాళోజి జయంతి మరియు తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కాళోజి వేషధారణలో బి.అనూష 9వతరగతి, అంజలి ఇంటర్ 1స్ట్ ఇయర్ విద్యార్థినులు చూపర్లను ఆకట్టుకున్నారు ఉపన్యాసాలు, కాళోజి కవితలు , కాళోజి పాటలకు నృత్య ప్రదర్శన లో విద్యార్థి నులందరు పాల్గొని , వారి గొప్పతనాన్ని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నులకు ఎండి ఇక్బాల్ బహుమతులు అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యునిలు తేజస్విని, రజిత, రాజ్యలక్ష్మి, పల్లవి, యశోద,సుజాత,మౌనిక,అనిత పాల్గొన్నారు.



# భారత్‌కు రక్షకుడు నరేంద్రుడే

## -పాకిస్తాన్‌కు, అమెరికాకు మోకరిల్లేది కాంగ్రెస్ పార్టీనే
## -బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి



**మొగుళ్ళపల్లి, సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య** : 140 కోట్ల భారత పౌరులను నిరంతరం కాపాడే రక్షకుడు మన ప్రధాని నరేంద్రుడేనని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాక్ కు భయపడేది..పాకిస్తాన్ కు బానిసగా ఉండేది..అమెరికాను అర్థించేది కాంగ్రెస్ పార్టీయేనని, 80 శాతం సింధు జలాలను అప్పనంగా పాకిస్తాన్ కు అప్పగించింది..పిఓకే సమస్యను సృష్టించింది..కాంగ్రెస్ ప్రియతమ నేత నెహ్రూనేనని.. పాక్ కాల్వలకు నిధులు కూడా సమకూర్చిన ఘనత నెహ్రూదేనని, 93 వేల మంది పాక్ సైనికులు పట్టుబడితే..పట్టు విడిచి పాకిస్తాన్ కు అప్పగించింది కాంగ్రెస్ పార్టీ ప్రియతమ నాయకురాలు ఇందిరా గాంధీనేని, సిమ్లా ఒప్పంద సమయంలో పిఓకే సమస్యను పరిష్కరించకుండా పాకిస్తాన్ కు భయపడింది. ఐరన్ లేడీ ఇందిరాగాంధీనేనని, ముంబై దాడుల వేల అమెరికాకు దాసోహమన్నది, పాకిస్తాన్ తో ప్రతిసారి కాళ్లభేరం చేసుకున్న ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని, స్వాతంత్రం వచ్చినప్పటి నుండి దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ భారత్ కు చేస్తున్న అన్యాయాలపై మల్లారెడ్డి మండిపడ్డారు. కానీ దేశ ప్రధానిగా నరేంద్రుడు ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి ప్రజల రక్షకుడిగా ఉంటూ..ఉగ్రవాద పాకిస్తాన్ కు చుక్కలు చూపిస్తూనే ఉన్నాడన్నారు. అవకాశం వచ్చిన ప్రతిసారి ప్రతీకారం తీర్చుకుంటున్నాడని, అమెరికా చెప్పిన..ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకున్న..వినేదే లేదని దేశభక్తుడిగా నరేంద్ర మోడీ స్పష్టం చేస్తున్నాడని కొనియాడారు. మూడుసార్లు పాకిస్తాన్ లోకి వెళ్లి మరీ దెబ్బ కొట్టాడని, తొలిగా సర్జికల్ స్ట్రైక్ తో ముష్కరుల పని పడితే..బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్ తో పాకిస్తాన్ లోని ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేశాడన్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్తాన్ కు సింధుజలాలను ఆపేశాడని, దౌత్య బహిష్కరణ చేశాడని, సరిహద్దులను మూసి వేశాడని, ఎగుమతులను ఆపివేసి..దిగుమతులను రద్దుచేసి..నలు దిక్కుల పాకిస్తాన్ ను ఉక్కిరి బిక్కిరి చేసి ప్రతీకారం తీర్చుకుంటామని చెప్పి మరీ చేశాడన్నారు. నరేంద్ర మోడీ మూడవసారి పాక్ లోని 11 ఉగ్రవాద స్థావరాలను, 9 వైమానిక స్థావరాలను కూల్చేశాడని.. పాకిస్తాన్ కు నరేంద్రుడు బుద్ధి చెప్పడం మాత్రమే కాదు. నరేంద్ర మోడీ పెట్టిన భయానికి పాకిస్తాన్ పయంటు కూడా తడుపుకుందన్నారు. మోడీ దెబ్బకు పాకిస్తాన్ చిగురాటుకుల వనికిపోయి కాళ్ళభేరానికి వచ్చిందన్నారు. ఈసారి కాలు దువ్వితే..కన్నెత్తితే..యుద్ధమే అంటూ పాకిస్తాన్ ను మన ప్రధాని నరేంద్రుడు హెచ్చరిస్తే..బిక్కు బిక్కు మంటూ..బేళ చూపులు చూస్తూ.. వెనుకడుగు వేసింది పాకిస్తాన్ అన్నారు. ఇది పక్కా మోడీ ఒక వ్యూహాత్మకంగా వ్యవహరించిన తీరు అన్నారు. ఆపరేషన్ సింధూర్ తో మనం సాధించిన వేట పాకిస్తాన్ కు కలలో కూడా ఊహించని విధ్వంసాన్ని అందించిందన్నారు. ఆపరేషన్ సింధూర్ లో భాగంగా ఉగ్రవాదులు, ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేశారని, ఇది ఆపరేషన్ సింధూర్ విజయమని, భారత త్రివిధ దళాల జయమని, మన మోడీ నాయకత్వం సాధించిన విజయమన్నారు. అగ్రదేశం అమెరికా భారతదేశంపై పన్నుతున్న కుట్రలను చిత్తుచేస్తూ..ప్రపంచ దేశాలను ఏకతాటి పైకి తీసుకొస్తూ..ప్రపంచంలో భారత్ ను విశ్వ గురువుగా నిలబెట్టేందుకు ఈ యుగపురుషుడు..కారణజన్ముడు నరేంద్ర మోడీ 70 ఏళ్ల వయసులో కూడా 18 గంటలపాటు 18 ఏళ్ల కుర్రాడి లాగా పనిచేస్తూ.. భారత్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కంకణ బద్ధుడవుతున్నాడన్నారు. భారీగా జీఎస్టీ పన్నులను తగ్గిస్తూ.. పేద ప్రజల అభిమానాన్ని చురగొంటూ..ప్రజలకు శ్రీరామరక్షగా అండగా ఉంటున్నారన్నారు.

# వస్త్ర వ్యాపారుల సంఘం మండల అధ్యక్షుడిగా కన్నయ్య






**పాలకుర్తి సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య)** వస్త్ర వ్యాపారుల సంఘం మండల అధ్యక్షుడిగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన కనుకుట్ల కన్నయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వస్త్ర వ్యాపారుల సంఘం సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా అల్లాడి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కూరపాటి సుదర్శన్, కోశాధికారిగా రాపాక సోమన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ వస్త్ర వ్యాపారస్తులందరూ ఐక్యమతంతో ఉంటూ ఒకరినొకరు సహకరించుకోవాలని సూచించారు. పోటీ సత్యాన్ని ఎదుర్కొనేందుకు ప్రస్తుత తరుణంలో ఐక్యమత్యం అవసరమన్నారు. ఈ సమావేశంలో వస్త్ర వ్యాపాంస్తులు శీలా చంద్రశేఖర్, రాపాక ఉపేందర్, దేవసాని కృపాకర్, అల్లాడి మహేష్,ఈగ శ్రీనివాస్, తమ్మి రమేష్, రాపాక వినయ్, రాపాక ఉదయ్, రాపాక ఉదయ్,దేవసాని సత్యనారాయణ చిలుకమారి రమేష్,సంతోష్ కుమార్, వెంకటేష్,అమరావతి సందీప్, చేతన్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాప్రతినిధులు




**తరిగొప్పుల సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య** అనారోగ్యంతో మంగళవారం రోజున ఈనాడు జర్నలిస్టు మెరుగు తిరుపతి తండ్రి మెరుగు ఎల్లయ్య అనారోగ్యంతో మంగళవారం రోజున మృతి చెందగా విషయం తెలుసుకున్న మండలంలోని ప్రజాప్రతినిధులు వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, ప్రసాద్ మైఖేల్ ఉదయ్ కిరణ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫోన్ ద్వారా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు తెరాస నాయకులు జగన్మోహన్ రెడ్డి లింగం రాజారాం సంజీవులు ప్రభుదాస్ సురేందర్ ఉప్పలయ్య టోనీ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు ఈ కేవైసీ హాజరు

## - ఈ విధానంతో నకిలీ హాజరుకు చెక్



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 09(మేజర్ న్యూస్ సూర్య):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నకిలీ హాజరుకు చెక్ పెట్టే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కేవైసీ హాజరు విధానాన్ని అమలు చేస్తోంది. ఈ సందర్భంగా మంగళవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఉపాధి హామీ కూలీల ఈ కేవైసీ హాజరు ప్రక్రియను ఏపీవో కుమారస్వామి పరిశీలించారు. అనంతరం ఏపీవో కుమారస్వామి మాట్లాడుతూ భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా 8394 జాబ్ కార్డులు, 16164 కూలీలు ఉన్నారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం 5668 జాబ్ కార్డులకు సంబంధించిన 9114 కూలీలు మాత్రమే పనిచేస్తున్నారని వెల్లడించారు. ఉపాధి హామీ పనులకు వస్తున్న కూలీల హాజరును నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కేవైసీ హాజరు విధానంతో పనిచేసిన కూలీలకే లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ పద్ధతి ప్రకారం పనులకు వచ్చిన వెంటనే కూలీల ఫోటోలు తీసి అప్లోడ్ చేస్తామని, నాలుగు గంటల తర్వాత మరోసారి ఫోటో తీసి అప్లోడ్ చేయడం ద్వారా ఒకే వ్యక్తి ఈ రెండు ఫోటోలలో ఉంటేనే వేతనాలు మంజూరు అవుతాయని వివరించారు. మండలంలోని ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో ఈనెల 30 వరకు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు ఏపీవో కుమారస్వామి తెలిపారు.

# పేకాట ఆడుతూ పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసిన ఎస్సై



**జనగామ టౌన్ సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య** సోమవారం రోజున ఉదయం 9:30 గంటలకు స్థానిక జనగామ పట్టణంలో విజయ లాడ్జ్ బాలాజీ నగర్ లో నమ్మదగిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్నారని. సమాచారం అందుకొని ఎస్సై రాజన్ బాబు మరియు పోలీస్ సిబ్బంది వెళ్లి రూమ్ నెంబర్ 306 లో అయిదుగురు వ్యక్తులు అందులో ఉన్నారు వారు పేకాట ఆడుతూ డబ్బులు పెట్టి ఆడుతున్నారు. ఎస్సై రాజన్ బాబు సిబ్బంది. వారిని అదుపులోకి తీసుకొని పేకాట ముక్కలను స్వాధీన చేసుకొని, వారి వద్ద అక్కడే నగదు 20,070/- రూపాయలు, సెల్ ఫోన్లు 6 మరియు మారుతి ఎర్టిగా కారు టీఎస్ 35, 66 50 నెంబర్ గల ది మరియు 321 పేక ముక్కలు స్వాధీన పరుచుకున్నారు. ఇట్టి విషయం ఇద్దరూ అంచుల సమక్షంలో వీరు జంగం చంద్రశేఖర్ కొనదొడ్డి జయ రాములు, మహమ్మద్ మౌలానా, బీలూరి శివరాములు, పటోళ్ల సతీష్, వీరి అందరిదీ గజవాడ గ్రామము రేగోడు మండలం మెదక్ జిల్లా అని చెప్పారు. వీరిని పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి పంచనామా ప్రకారం గా వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. అని ఇన్స్పెక్టర్ దామోదర్ రెడ్డి తెలిపారు.

సూర్య



# కాంగ్రెస్ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలి



## - మండల అధ్యక్షుడు సిద్దన రమేష్

**చెన్నారావుపేట సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య..** గ్రామాల్లో కాంగ్రెస్ నూతన కమిటీల నియామకల్లో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం చెన్నారావుపేట మండలంలో లింగగిరి గ్రామంలో .ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు లింగగిరి గ్రామ అధ్యక్షులుగా మంద సోమయ్యను,వర్కింగ్ ప్రెసిడెంట్–చీకటి చిన్న రాజు ఉపాధ్యక్షులు కూరపాటి సదయ్య,కుక్కల కుమారస్వామి ప్రధాన కార్యదర్శులు తాడేం ప్రభాకర్,సప్పిడి సాగర్ కార్యదర్శులు పైండ్ల వెంకన్న అనుముల సుధాకర్,కోశాధికారి బుపెల్లి ప్రసాద్ లను ఏకగ్రీవంగా నియమించినట్టు మండల అధ్యక్షులు రమేష్ తెలిపారు.. సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షులు కార్యవర్గం ప్రతి గ్రామ కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా కృషి చేయాలని . రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్,మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ కార్యదర్శి లు భూక్య మోహన్ నాయక్ మండల్ కాంగ్రేస్ ప్రచారా కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చిందం కుమార్ మాజీ సర్పంచులు చంద్రయ్య,గణేష్,భాస్కర్ మాజీ ఎంపీటీసీ బూడిద రాణీ,వెంకటేశ్వర్లు,మల్లం సాగర్ మల్లం వేణు దాసరి చిన్న కట్టయ్య కుక్కల చిన్నమల్లు, ఓరుగంటి ప్రభాకర్ అంబాలా శ్రీను అంబాలా కుమార్ జక్కుల సాల్మన్, మాదారపు కోర్నెల్, పులి రాములు,కుసుమ మల్లయ్య బూడిద కుమారస్వామి,రాకం శ్రీను బూరుగు సుధాకర్, తాడేం రామ్ చంద్రు, దాసరి వెంకన్న,తాడేం చిరంజీవి, తాడేం శోభన్, బూరుగు,చిన్న సూరయ్య తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

## అమృతం లాంటి మాతృభాషను ఆదరించాలి: హెచ్ ఎం జయ



**చెన్నారావుపేట సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య :** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్.ఎం తేజావత్ జయ అధ్యక్షత వహించగా, తెలుగు ఉపాధ్యాయుడు లెంకలపల్లి మొగిలి ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు కాళోజీ గారి సాహిత్య ప్రస్థానం, ఆయన రచనలలోని సామాజిక స్పృహ, ప్రజల పట్ల ఉన్న అంకితభావం గురించి ప్రసంగించారు. ఉపన్యాసం, చిత్రలేఖనం,క్విజ్,నృత్య పోటీలు నిర్వహించగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా హెచ్.ఎం తేజావత్ జయ మాట్లాడుతూ, "కాళోజీ తెలుగు సాహిత్యంలో ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా రచనలు చేశారు. విద్యార్థులు ఆయన ఆలోచనలను అనుసరించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలి" అన్నారు.తెలుగు ఉపాధ్యాయుడు లెంకలపల్లి మొగిలి మాట్లాడుతూ, "కాళోజీ రచనలు ప్రజల మనసులో మేలుకొలుపు కలిగించాయి.



విద్యార్థులు ఆయన కవిత్వాన్ని చదివి జీవన మార్గదర్శకత్వాన్ని పొందాలి" అని సూచించారు.తెలంగాణ భాష మన ఆత్మ, మన గుర్తింపు. మన భాషను కాపాడి, తరతరాలకు అందించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం" అని పేర్కొన్నారు. "కాళోజీ, దాశరథి వంటి మహనీయులు తెలంగాణ భాషను సాహిత్యంతో వెలుగులోకి తెచ్చారు. మనమూ ఆ మార్గంలో నడవాలి" అని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.విద్యార్థులు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో తెలంగాణ భాషా వైభవాన్ని ప్రతిబింబించారు. చివరగా పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత,రాగి శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, గజవెల్లి సుందర్,కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్,రమాదేవి,హంస రామకృష్ణ,జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లుతో పేదింటి కల నెరవేరింది



**గూడూరు సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య ):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రు గూడెం ఇందిరమ్మ ఇండ్ల. లబ్ధిదారులు చింత యశోద.కొనక లక్ష్మి. గార్ల ఇల్లు ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ చంటి స్వామి,మండల కాంగ్రెస్ నాయకులు సమ్మక్కజిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్,పేరాల సురేందర్,చాంద్ పాషా, గోనె శోభన్, పాల్గొన్నారు,

# బంజారా ఆత్మగౌరవ శాంతి ర్యాలీకి తరలివెళ్లిన బంజార నాయకులు




**పాలకుర్తి సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య)** వరంగల్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన బంజారా ఆత్మగౌరవ శాంతి ర్యాలీ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గ యల్–జేఏసీ నాయకులు తరలి వెళ్లారు. యల్–జేఏసీ రాష్ట్ర కమిటీ కో–ఆర్డినేటర్ బానోత్ మహేందర్ నాయక్ సారథ్యంలో పాలకుర్తి నియోజకవర్గంలోని బంజారా ముఖ్యనాయకులు భారీ సంఖ్యలో బయలు దేరడం జరిగింది.తరలి వెళ్లిన వారిలో లో జేఏసీ పాలకుర్తి మండల కన్వీనర్ లకావత్ వెంకట్ నాయక్,కార్యవర్గ సభ్యులు లకావత్ నాగరాజు నాయక్, లకావత్ సురేష్ నాయక్, ధరావత్ రాంసింగ్ నాయక్, బానోత్ రాజన్న నాయక్, దారావత్ మహేష్ నాయక్, గుగులోత్ వీరేష్ నాయక్, భూక్యా శ్రీను నాయక్, భూక్యా కిషన్ నాయక్, బానోత్ నవీన్ నాయక్, లక్ పతి నాయక్, జీవన్ నాయక్, మహేందర్ నాయక్ ఉన్నారు.

# ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి




**గూడూరు సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజు తెలంగాణ కవి రచయిత శ్రీ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ పరశురాములు విద్యార్థి విద్యార్థులను ఉద్దేశించి శ్రీ కాళోజి నారాయణ రావు తమ కవిత్వము రచనల ద్వారా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసారని తెలంగాణ ప్రజలందరికి స్ఫూర్తిదాయకమని కాళోజి గారికి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా అధ్యక్షతన కాంగ్రెస్ నేతల రివ్యూ మీటింగ్



**జనగామ టౌన్ సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య** జనగామ జిల్లాలో మహిళా కాంగ్రెస్ నేతల సమావేశం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా అధ్యక్షతన డిసిసి కార్యాలయము జనగామ లో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంబ సూచన మేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు జనగామ జిల్లా నెలవారి మీటింగ్ ఈ మీటింగుకు జిల్లా ఇన్చార్జ్ మహిళా కాంగ్రెస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అపర్ణ జనరల్ సెక్రెటరీ శ్రీలత రెడ్డి హాజరైనారు బడికె ఇందిరా అపర్ణ మాట్లాడుతూ సమావేశంలో బూతు స్థాయి కమిటీలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి వెళ్లి మహిళలకు వివరించాలని రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనకు అవకాశం వస్తే నిలబడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నారు దాదాపు మన రాష్ట్రంలో 10 లక్షల పైగా కొత్త రేషన్ కార్డులు అందజేయడంతో పాటు సన్న బియ్యంతో పేదల కడుపులు నింపుతున్న విషయం మనం చాలా గర్వంగా చెప్పుకోవచ్చు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలిపించే దిశగా మనందరం పనిచేయాలి మన తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగ వస్తుంది కాబట్టి ప్రతి మహిళ లబ్ధిదారులకు రెండు చీరలు ఉచితంగా సీఎం రేవంతన్న ప్రభుత్వం ఇస్తుంది. 318 కోట్ల ఖర్చుతో దాదాపు 9 కోట్ల మీటర్ల బట్టల తయారీకి అనుమతి ఇచ్చింది ప్రతి చీర దాదాపు 800 రూపాయల విలువగల చీర ప్రతి మహిళా సోదరి కట్టుకునే విధంగా తయారు చేయిస్తున్నారు చేనేత నేతనులకు ఉపాధి కలుగుతుంది ఈ చీరలను సెప్టెంబర్ 15వ తేదీ లోపు పూర్తి చేయాలని మన ప్రభుత్వం 65 లక్షల చీరలకు తయారీ చేయడానికి ఆర్డర్ ఇచ్చిందని అన్నారు ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు యాదవ్ హాజరై రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ఎవరైతే పోటీ చేస్తారో వాళ్ళ లిస్టు తయారు చేయవలసిందిగా అదేవిధంగా ఒక గ్రామంలో 5నుండి 6 మహిళా కమిటీ మెంబర్స్ ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ కళ్యాణి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మున్ని సెక్రెటరీ ధనలక్ష్మి నర్మెట మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి సిల్వార్ మండల అధ్యక్షురాలు శోభ జనగాం టౌన్ అధ్యక్షురాలు శ్రీలత టౌన్ ఉపాధ్యక్షురాలు అండాలు బూత్ కమిటీ మెంబర్స్ అనిత ఉపేంద్ర మంజుల హేమలత సువర్ణ సబిత అరుణ భారతి సరిత భవాని అరుణ కోమలత అరుణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అరవింద్ తదితరులు మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# కేంద్ర ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్న కాంగ్రెస్

- ముల్కనూరులో బీజేపీ నాయకుల ధర్నా, రాస్తారోకో
- సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నం
- పోలీసులకు కార్యకర్తలకు మధ్య తోపులాట



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 09(మేజర్ న్యూస్ సూర్య):** కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ బదనాం చేస్తుందని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని నిరసిస్తూ భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, బిజెపి కార్యకర్తలకు మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. అనంతరం బిజెపి నాయకులు పైడిపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ యూరియా సాకుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతుందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కోసం సిఫారస్ చేయగా, కేంద్ర ప్రభుత్వం 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి అందించిందన్నారు. భీమదేవరపల్లి మండలంలో 10 ఎకరాల భూస్వాములు యూరియా కోసం ఎక్కడ చెప్పులతో కానీ పాసు పుస్తకాలతో కానీ వేచి చూడలేదని ఆయన అన్నారు. అనవసరంగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తే తగదని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, నాయకులు దుర్గా సింగ్, చిదురాల రమేష్, ఊసకోయిల కిషన్, గుండెల్లి సదానందం, బొజ్జపూరి పృథ్వీరాజ్, కంకల సదానందం తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు సీజ్



**పాలకుర్తి సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య)** దేవరుప్పుల వాగు నుండి కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారం మేరకు చెన్నూరు శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ పట్టుకొని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం చేశారు.

# ఘనంగా తక్కెళ్ళపల్లి జన్మదిన వేడుకలు



**నెల్లికుదురు సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్(సూర్య)** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం మండలబిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు జన్మదిన వేడుకలు ఘనంగ నిర్వహించి,శాలువా కప్పి పుష్పగుచ్చాలు ఇచ్చి సత్కరించిన అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మండల నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్,ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్ రెడ్డి,జాతీయ మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్, యూత్ జిల్లా నాయకులు తూళ్ళ వివేక్,మునగంటి కుమార్, మదనతుర్తి గ్రామశాఖ అధ్యక్షులు మంద అశోక్,నెల్లికుదురు పట్టణకార్యదర్శి వరిపెల్లి వెంకటేష్, మండల యూత్ నాయకులు ఆకుల మల్లేష్,పల్లె వెంకట్రాములు, సోషల్ మీడియా ఇన్చార్జ్ బొమ్మెర అనిల్, చందు పాల్గొన్నారు.

# లారీ టాటాఏసీ ఢీ

## - ముగ్గురికి తీవ్ర గాయాలు





**బచ్చన్నపేట సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్( సూర్య)** బచ్చన్నపేట మండలం అలింపురం గ్రామం విఎస్ ఆర్ నగర్ గ్రామాల మధ్యలో లారీ టాట ఏసీ ఢీకొన్నాయి. టాటా ఏసీ లో ఉన్న డ్రైవర్ శ్రీనివాస్. పి శ్రీనివాస్ కే శ్రీనివాస్ ముగ్గురి కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. టాటా ఏసీ వెహికల్ చాప పిల్లలను ప్యాకింగ్ ద్వారా తీసుకపోవటం ద్వారా అందులో ఉన్న ఆక్సిజన్ వలన లారీ,టాటా ఏసీ వాహనం ఢీకొనడంతో మంటలు చెలరేగి వాహనం దగ్ధమైనట్లుగా సమాచారం. సమాచారం అందుకున్న బచ్చన్నపేట ఎస్సై హమీద్ తన పోలీస్ సిబ్బందితో కలిసి గాయాలు అయిన ముగ్గురిని చికిత్స నిమిత్తము జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జనగామ నుండి ఫైరింజన్ వచ్చి మంటలను ఆరుపారు.

# చదువుకునే విద్యార్థులకు శాపంగా యూరియా పంపిణి

- పంచాయతీలు,పాఠశాలలే రైతు సొసైటీలకు అడ్డాలు
- పంచాయతీ కార్యాలయాలే.. ఎరువులకు గోడౌన్ లా
- ప్రభుత్వ పాఠశాలలో యూరియా కోసం రైతుల కూపన్‌ల కోసం క్యూ లైన్
- చూసి చూడనట్లు అధికారులు






**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 9.** రైతులకు సేవ చేసేందుకు రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేటందుకు,గ్రామపంచాయతీలను గోడౌన్ అడ్డాలుగా వాడుకుంటూ,తమ కార్యకలాపాలను నాయకులు గత కొన్ని సంవత్సరాలుగా యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.ఈ మధ్యకాలంలో రైతులకు యూరియా కొరతతో అనేక ఇబ్బందులు పడుతూ ఉన్నారు. యూరియా కొరత రైతులకు శాపంగా మారినా,ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కూడా యూరియా శాపంగా మారింది. వివరాల్లోకి వెళ్తే బయ్యారం మండలంలోని రైతు సహకార సంఘం కార్యాలయం మండల కేంద్రంలో గత అనేక సంవత్సరాలు నుండి కొనసాగుతుంది.ఈ మధ్యకాలంలో గత రెండు మూడు సంవత్సరాల నుండి సొసైటీ అనుబంధంగా పలు గ్రామపంచాయతీ పరిధిలో సొసైటీ అనుబంధ సెంటర్ లను కొనసాగిస్తూ రైతులకు చేరువగా సేవలను అందిస్తున్నట్లు రైతులు తెలుపుతున్నారు. ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం రైతులు యూరియా కోసం ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలనందు పెద్ద ఎత్తున రైతులు గుమికూడి క్యూ లైన్ లు కట్టి కూపన్ల కోసం బారులు తీరి వ్యవసాయ,రెవిన్యూ,పోలీసుల పర్యవేక్షణ లో కూపన్ ల కోసం ప్రభుత్వ పాఠశాల నడుస్తున్న సందర్భంలోనే రైతుల అక్కడికి చేరుకొని పెద్ద ఎత్తున గుమి కూడడంతో విద్యార్థులు ఒకింత ఆందోళనకు గురయ్యారు.సాయంత్రం 3 గంటలకే బడి గంట కొట్టి ఇంటికి పంపించినట్లు సమాచారం.ఈ విషయంపై తల్లిదండ్రులు యూరియా కోసం ప్రభుత్వ పాఠశాలను ఉపయోగించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.చదువుకునే విద్యార్థులు మా తల్లిదండ్రులు యూరియా కోసం మా స్కూలుకు వచ్చారేంటని ఒకింత ఆందోళనకు గురయ్యారు.గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే సొసైటీ నిర్వాహకులు ఓ గదిని గోడౌన్ గా మార్చి యూరియాను నిలువ చేశారు. దీనితో ప్రభుత్వ పాఠశాలలో రైతుల క్యూ లైన్ లో అధికారులు రాసే కూపన్ లను తీసుకొని గ్రామపంచాయతీలోని యూరియా నిల్వ గోడౌన్ వద్ద చేరుకొని యూరియా కట్టలు రైతులకు అధికారులు పంపిణీ చేశారు. దీనిపై మండల విద్యాశాఖ అధికారిని దేవేంద్ర చారిని వివరణ కోరగా పాఠశాల నడుస్తున్న సమయంలో రైతులు అక్కడికి వస్తున్న విషయం నాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని, పాఠశాల విధుల సమయంలో విద్యార్థుల చదువులు ఆటంకం కలగకుండా సంబంధిత విద్యాశాఖ నుండి పాఠశాల ఆవరణలో రైతుల యూరియా కట్టల కోసం కూపన్ల కోసం అధికారుల అనుమతి తీసుకోవాలని,దీనిపై పరిశీలన చేసి వివరాలు తెలుసుకుంటానని తెలిపారు.దీనిపై ఎంపీడీవో విజయలక్ష్మి నీ వివరణ కోరగా ఉప్పలపాడు గ్రామపంచాయతీలో సొసైటీ సబ్ సెంటర్ కోసం పంచాయతీ కార్యాలయ గదిని వాడుకున్నట్లు తమకు తెలియదని,అది ఎప్పటి నుంచి నిర్వహిస్తున్నారో నాకు సమాచారం తెలియదు.పై అధికారులను అడిగి తెలుసుకుంటానని బదులిచ్చారు.దీనిపై మహబూబాబాద్ జిల్లా డిపిఓ హరి ప్రసాద్ ను ఫోన్ లోవివరణ కోసం ప్రయత్నం చేయగా,మీటింగ్ లో ఉన్నా అని తెలిపారు.



## గురుకుల పాఠశాలలో కాళోజి జయంతి

- తన కలంతో తెలంగాణ రాష్ట్ర భాషకు ప్రాముఖ్యతను సంపాదించి పెట్టారు
- ఎం జె పి పెద్దాపూర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత
- ఒక గొప్ప ప్రజా కవి పద్మ విభూషణ్ గ్రహీత తెలంగాణ వైతాళికుడు
- తెలుగు సబ్జెక్టు బోధకురాలు సుహాసిని

**ఆత్మకూరు సెప్టెంబరు 09, మేజర్ న్యూస్ (సూర్య):** మంగళవారం ఆత్మకూరు మండలంలోని గుడెప్పాడు గ్రామ శివారులోని ఎం జె పి గురుకుల (పెద్దాపూర్) పాఠశాల నందు కాళోజి నారాయణరావు జయంతి ఘనంగా నిర్వహించారు.అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని తన కలంతో తెలంగాణ రాష్ట్ర భాషకు ఒక ప్రాముఖ్యతను సంపాదించిపెట్టారు అని మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత విద్యార్థులకు తెలియజేశారు. ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కాళోజి జయంతిని ఘనంగా నిర్వహించారు.తెలుగు ఉపాధ్యాయురాలు సుహాసిని మాట్లాడుతూ కాళోజీ ఒక గొప్ప ప్రజా కవి,పద్మ విభూషణ్ గ్రహీత,తెలంగాణ వైతాళికుడు.పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది,అన్యభాష నేర్చి ఆంధ్రంబు రాదంటూ సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా అంటూ తన కలానికి పదును పెట్టి తెలుగు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడు. తను నిజాములకు వ్యతిరేకంగా ఎన్నో రచనలు చేశారు.తన జీవితాన్ని ప్రత్యేక తెలంగాణ కోసం దారబోసాడు అని పలు విషయాలు విద్యార్థులకు తెలియజేశారు.



## తెలంగాణ ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు



**పాలకుర్తి సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో శ్రీ పోతన సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో తెలంగాణ దిక్కార స్వరం ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి,తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పోతన సాహిత్య కళావేదిక అధ్యక్ష కార్యదర్శులు మాన్యపు బుజేందర్, దేవసాని ఉపేందర్ లు మాట్లాడుతూ తెలంగాణ భాష యాస కొరకు అహర్నిశలు కృషి చేసిన తెలంగాణ ధిక్కారస్వరం, తెలంగాణ కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన ధీరుడు కాళోజి, మా భాష ఇదే మా యాస ఇదే అని వెలిగెత్తి చాటిన అసలైన తెలంగాణవాది కాళోజీ అని కొనియాడారు. కాళోజి నారాయణరావు గారి ఆశయాలను కొనసాగిస్తామని వారు ప్రతిన పూనారు.ఈ కార్యక్రమంలో బమ్మెర దేవస్థాన మాజీ చైర్మన్ డాక్టర్ పెంతోట వెంకటాచారి, సింగరపు దీపక్,మాడరాజు యాకయ్య,మాడరాజు భాస్కర్,దేవసాని నరేష్, జున్ను ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మ విభూషణ్ ప్రజాకవి కాళోజీ జయంతి వేడుక

**- తెలంగాణ ప్రజల భాష ఉద్యమ కేరటం కాళోజీ**
**- తెలంగాణ తొలి పొద్దు కాళోజీ జి జె సీ ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి**



**జనగామ టౌన్ సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య** తేది 09-10-2025 మంగళవారం రోజున స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మకంచ జనగామలో జరిగిన కాళోజీ జయంతి వేడుకలో 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి- అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట అని 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా నిక్కచ్చిగా కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడని కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యాపకులను మరియు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవిప్రసాద్ విద్యార్థులతో నా గొడవ పుస్తకంలో పుట్టుక నీది చావు నీది, బతుకంతా సమాజానిది అని సామాన్యుడే నా దేవుడు అని హింస తప్పు రాజ్య హింస మరీ తప్పు అని తొలగి తొవ్వనిచువాడు ఎవడు తోసుకుపోవాలి గాని అని తన రచనల ద్వారా మేల్కొల్పిన ప్రజా కవిగా, తెలంగాణ భాషా కవిగా, తెలంగాణ తొలి పొద్దుగా కాళోజీ నిలిచారాన్నారు కాళోజీ నారాయణరావు లేదా కాళోజీ తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతాడు. ఆయన రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం కవిత్వం వ్రాసిన ప్రజాకవి హక్కులడిగిన ప్రజల మనిషి ఉద్యమం నడిపిన ప్రజావాది మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి నిజాం దమన నీతికి నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు. ఆయన స్వాతంత్ర్యసమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడని కళాశాల తెలుగు అధ్యాపకులు భూక్యా సేవా విద్యార్థులకు తెలిపారు. కాళోజీ చేసిన సేవాలకు 1992లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ పొందాడని, ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవం గా చేసి గౌరవించిందని, వరంగల్ లో నెలకొన్న వైద్య విద్యాలయానికి ఆయన పేరు పెట్టబడిందని, కాళోజి నారాయణరావుకి కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ వారు డాక్టరేట్ ప్రదానం చేసారని కళాశాల స్టూడెంట్ కౌన్సిలింగ్ ఆఫీసర్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, వరుధిని రజిత గణేష్ ఇశ్రాత్ భాను ముక్తాదిర్ నాగేందర్ కరుణాకర్ ప్రియదర్శిని రేఖ శంకర్ షహనాజ్ మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## యుఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 09 (మేజర్ న్యూస్ సూర్య):** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యు ఎస్ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో ఈనెల 15,16 తేదీల్లో హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు మనోజ్ పిలుపునిచ్చారు. మంగళవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డీఈవో, ఎంఈఓ, కాంట్రాక్ట్ లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని కోరారు. సంక్షేమ వసతి గృహాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, వసతి గృహాల్లో విద్యార్థులు చదువులు కొనసాగించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వసతులు, త్రాగునీరు, మూత్రశాలల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విద్యార్థులు, కవులు, కళాకారులు, మేధావులు, పెద్ద ఎత్తున తరలివచ్చి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విజ్ఞాన క్షేత్ర పర్యటనలో విద్యార్థులు

**కొత్తగూడ,సెప్టెంబర్ 09(మేజర్ న్యూస్ (సూర్య)** కొత్తగూడ మండలంలోని దొరవారి వేంపల్లి పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా రకరకాల



పంటలు, రకరకాల మొక్కలు, మొక్కలు పెరిగే విధానం, పంట పండే విధానం పరిశీలన చేశారు. మొదటగా పంట పొలాలను పరిశీలించి, అక్కడ పండే పంటల రకాల గురించి,పంట మొక్కల వివిధ భాగాల గురించి, వాటి సాగు విధానాలు గురించి తెలుసుకున్నారు. రైతులు కష్టపడి ఆహారం ఎలా ఉత్పత్తి చేస్తారో ప్రత్యక్షంగా చూసి, పంటల ప్రాముఖ్యతను గ్రహించారు. తరువాత సమీపంలోని అడవిలోకి వెళ్లి, అక్కడి చెట్లను పరిశీలించారు. వాటి ఉపయోగాలు, ఔషధ విలువలు, పర్యావరణానికి కలిగించే ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. పర్యటన ద్వారా విద్యార్థులు ప్రకృతి వైవిధ్యాన్ని దగ్గరగా అనుభవించారని, విజ్ఞాన క్షేత్ర పర్యటనలలో విద్యార్థులు శాస్త్రీయ అంశాలపై ఆసక్తి పెంచుకోవడానికి, వ్యవసాయ క్షేత్రాలలో రైతుల పనిని అర్థం చేసుకోవడానికి, ఈ పర్యటనలు జట్టుకృషిని ప్రోత్సహిస్తాయి. విషయాన్ని లోతుగా అర్థం చేసుకునేలా అలాగే విద్యార్థులలో ఉత్సుకతను పెంచుతాయని పాఠశాల ఉపాధ్యాయులు సువర్ణపాక క్రిష్ణ తెలియజేశారు.

## ప్రజాకవి కాళోజీ జయంతి కవి సమ్మేళనం రాజేంద్రప్రసాద్‌కు సన్మానం



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబరు 09):-** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ సంయుక్తంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సభలో జనగామకు చెందిన మసురం రాజేంద్రప్రసాద్ కవితా గానం చేసి డాక్టర్ ఎన్ బాలా చారి కార్యదర్శి తెలంగాణ సాహిత్య అకాడమీ డాక్టర్ నందిని సిద్ధారెడ్డి పూర్వ అధ్యక్షులు తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రముఖ కవి రామకృష్ణ చంద్రమౌళి చేతుల మీదుగా ఘనంగా సన్మానం పొందారు.

## తక్కెళ్లపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణ రావు



**కేసముద్రం, సెప్టెంబర్ 9:** శాసన మండలి సభ్యులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కెళ్లపల్లి రవీందర్ రావు పుట్టినరోజును పురస్కరించుకొని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణ రావు మహబూబాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు బారసా నాయకులు పాల్గొన్నారు.

## పేకాటస్థావరంపై దాడి

**- ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్**




**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 09 (మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల మేరకు మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2 వేలు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా యూరియా పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు

- అధిక ధరలకు యూరియా విక్రయించిన ఎరువుల దుకాణం సీజ్
- రైతులకు అందుబాటులో యూరియా
- రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు వదంతులను నమ్మవద్దు
- వ్యవసాయ శాఖ ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు
- మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్





**కొత్తగూడ సెప్టెంబర్ 09 (మేజర్ న్యూస్ (సూర్య)** మండల వ్యాప్తంగా యూరియా పంపిణీకి పగడ్బందీ ఏర్పాట్లు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మకాలను కొనసాగించడం కోసం జిల్లా యంత్రాంగం యావత్తు యుద్ధ ప్రాతిపదికన విధులు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు,మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్ లు అన్నారు.కొత్తగూడ మండలంలో ఇప్పటివరకు (1750) మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశామని, నేడు(50) మెట్రిక్ టన్నులు, రేపు(40) మెట్రిక్ టన్నులు రావడం జరుగుతుంది అని రానున్న రోజుల్లో వచ్చే యూరియాను రైతులకు వేగంగా పారదర్శకంగా సరఫరా చేయుటకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో రెండు క్లస్టర్లు బత్తులపల్లి, కొత్తగూడ, పోగుల్లపల్లి, సాదిరెడ్డిపల్లి, ఎదుల్లపల్లి క్లస్టర్ రైతు వేదిక లలో యూరియా పంపిణీ చేయడం కోసం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి రైతులకు ముందస్తు సమాచారం కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు.అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణం నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందులో భాగంగానే బయ్యారం మండల కేంద్రంలో సన ఎరువుల దుకాణం ను లైసెన్స్ క్యాన్సిల్ చేసి సీజ్ చేయడం జరిగిందన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అనవసర వదంతులు నమ్మవద్దని ఆయన అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 25, వేల 406, మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కె.రాజు, ఎంపీడీవో ఏ.రోజా రాణి, ఏవో ఉదయ్, ఎస్ఐ రాజ్ కుమార్, ఏఈఓ రాజ్, ఆర్ఐ, ఎన్.పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

- కలహాలతో ఉన్న కక్షిదారులు కదలిరండి, కలిసిపోండి
- మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరుగుల అశోక్
- లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య:** రాజీ మార్గమే రాజమార్గమని, కలహాలతో ఉన్న కక్షిదారులు సెప్టెంబర్ 13న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో నిర్వహించబోయే నేషనల్ లోక్ అదాలత్ కు కలిసివచ్చి.. కేసులను పరిష్కరించుకొని, కలిసి పోవాల్సిందిగా మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరుగుల అశోక్ తెలిపారు. గురువారం ఆయన తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లోక్ అదాలత్ లో న్యాయ శాస్త్ర కోవిదులు, అధికార, అనధికార ప్రముఖుల సమక్షంలో స్నేహపూరితమైన వాతావరణంలో ఉభయ పక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా మీకు ఉండబడినటువంటి కేసులలో తుది పరిష్కారం పొందవచ్చని తెలిపారు. వ్యయ ప్రయాసలు లేని సత్వర న్యాయం పొందాలంటే లోక్ అదాలత్ వ్యవస్థను వినియోగించుకోవాలన్నారు. చిరకాలంగా కోర్టులందు అపరిష్కృతంగా నిలిచిపోయిన కేసులను తక్కువ వ్యవధిలో ఖర్చు లేకుండా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. భార్యాభర్తల మధ్య గల వివాహ సంబంధమైన వివాదములు, మనోవర్తి, విడాకులు, అన్ని రకాల సివిల్ కేసులు, భూ వివాదాలు, చట్టరీత్యా రాజీకి అర్హతైన అన్ని రకాల క్రిమినల్ కేసులు మరియు చెక్ బౌన్స్ మొదలైన కేసులకు లోక్ అదాలత్ ద్వారా శాశ్వతమైన, అంగీకారమైన, యోగ్యమైన సత్వర పరిష్కారాలను పొందవచ్చన్నారు. కోర్టుల చుట్టూ పలుమార్లు తిరగవలసిన పని లేకుండా సృహృద్భావ వాతావరణంలో అప్పీలు లేని, న్యాయబద్ధమైన అంతిమ తీర్పులు పొందాలంటే లోక్ అదాలత్ లను వినియోగించుకోవాలన్నారు. కోర్టులో పెండింగ్ కేసులు ఉన్న వారు ఎస్ఐ బోరుగుల అశోక్ ఫోన్ నెంబర్ 8712658126, కోర్టు కానిస్టేబుల్ ఫోన్ నెంబర్ 9603396097, పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 8712658147 లకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

# మోడల్ స్కూల్ లో తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 09 (మేజర్ న్యూస్ సూర్య):** కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరించుకుని మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని భీమదేవరపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో ప్రిన్సిపల్ రెహమాన్ ఆధ్వర్యంలో ప్రజా కవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాళోజి చేసిన సేవలను కొనియాడారు. మోడల్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు చేరాల రామన్ 50 పుస్తకాలను పాఠశాలకు బహుమతిగా అందజేశారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అంతకు ముందు వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు పరకాల శ్రీనివాస్, అన్వర్ పాషా, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో కామ్రేడ్ మావో 49 వ వర్ధంతి వేడుకలు



**కొత్తగూడ సెప్టెంబర్ 09 (మేజర్ న్యూస్ (సూర్య)** ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు చైనా విప్లవోద్యమ నాయకుడు కామ్రేడ్ మావో 49 వర్ధంతిని కొత్తగూడ మండలంలోని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ స్థానిక కామ్రేడ్ కృష్ణా స్మారక భవనంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బూర్కా వెంకటయ్య మాట్లాడుతూ%ౌ%. మార్క్సిజం లెనినిజం మావో ఆలోచన విధాన%శీ% వెలుగులో విప్లవాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. కామ్రేడ్ మావో అమరుడై నలభై తొమ్మిది సంవత్సరాలు అవుతున్న తన సాయుధ పోరాట పందా విప్లవోద్యమ చరిత్ర ఎప్పుడు సజీవంగానే ఉంటాయన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్ట్ హిందూ మతోన్మాత కుట్రలను ఎండగడుతూ నేడు మధ్యభారతంలో జరుగుతున్న ఆపరేషన్ కహారును వెంటనే ఆపాలని ఆదివాసి ప్రజల అననాన్ని ఆపాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఊరియా అందించడంలో తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తూ ఈరోజు వరకు రైతులకు యూరియా అందించడంలో విఫలమైందని వారు అన్నారు, ఈ సందర్భంగా బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించి విప్లవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈయొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న, శ్రీశైలం, బుచ్చి రాములు, సమ్మక్క, పుల్లక్క, రాజమల్లు, జామ్లా, సోమన్న, ప్రభాకర్, మహేందర్, రామస్వామి, వినేష్ పాల్గొన్నారు.

# సిఐకి పాలాభిషేకం



**డోర్నకల్ సెప్టెంబర్ 09: మేజర్ న్యూస్ (సూర్య)** డోర్నకల్ మండలంలో ఓగ్రామానికి చెందిన మహిళ కుటుంబం డోర్నకల్ సిఐ చంద్రమౌళి కి పాలాభిషేకం చేశారు వివరాల్లోకి వెళితే ఓ మహిళకుతెలియకుండా తన భర్త మరో యువతినిపెళ్లి చేసుకోవడంతో విషయం తెలుసుకున్న మొదటి భార్య డోర్నకల్ పోలీస్ స్టేషన్ లో ఇద్దరు కుమార్తెలతో కలిసి పిర్యాదు చేసింది డోర్నకల్ సిఐ చంద్రమౌళి వెంటనే స్పందించి,భర్తకు,పోలీస్ స్టైల్ లో కౌన్సిలింగ్ ఇవ్వడంతో, మొదటి భార్య కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.మరో రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తూ,తన సేల్ పోన్లో సిఐ చంద్రమౌళి పూటో ముందు పాలాభిషేకం చేశారు.

# సిఎమ్ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**జనగామ టౌన్ సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య** ఈ నెల 15 న కామారెడ్డిలో జరిగే బీసీ మహాసభ ను విజయవంతం చేయాలి.బీఆర్ఎస్ ,బీజేపీ పార్టీలు యూరియా సరఫరా కాకుండా అడ్డుకుంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని, తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక చీకటి ఒప్పందంతో బీఆర్ఎస్ ,బీజేపీ పార్టీలు యూరియా సరఫరా కాకుండా అడ్డుకుంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని, తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు. బిఆర్యస్ పార్టీ పేరొందిన మాజీ మంత్రి, మాజీ ఎంపీ ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలను కలిసి కుట్రకు తెరలేపారు. ఈ రెండు పార్టీల కుట్రలను తెలంగాణ ప్రజలు ముఖ్యముగా రైతులు గమనించాలని చేతులు జోడించి విజ్ఞప్తి .యూరియా సరఫరా అంశం కేంద్రం ప్రభుత్వం పరిధిలోనిది ఈ నెల 15 న కామారెడ్డిలో జరిగే బీసీ మహాసభ ను విజయవంతం చేయాలి. జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో 4,00,000(నాలుగు లక్షల రూపాయల) విలువైన "సిఎమ్ఆర్ఎఫ్ చెక్కులను మన స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్ గ్రామంలోపంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యముగా రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో నడుస్తున్న ప్రజాప్రభుత్వానికి ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక ముఖ్యముగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూసి ఓర్వలేక రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేని యూరియా సరఫరా అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం మీద నెట్టివేస్తున్నారు. ఈ కుట్రలకు ఆజ్యం పోసిన బిఆర్యస్ పార్టీలో పేరొందిన ఓ మాజీ మంత్రి, మాజీ ఎంపీ రాత్రికి రాత్రే ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలను కలిసి యూరియా సరఫరా కాకుండా అడ్డుకుంటున్నారు. యూరియా సరఫరా అంశం కేంద్రం పరిధిలోనిధి. ఈ రెండు పార్టీల కుట్రలను తెలంగాణ ప్రజలు ముఖ్యముగా రైతులు అర్థం చేసుకోవాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నాను. బీసీల రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న మన ప్రియతమ నాయకుడు రేవంత్ రెడ్డి మన బీసీ ల ఆశాజ్యోతి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన కామారెడ్డిలో జరిగే బీసీ మహా మహాసభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లి సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జనగామ నియోజకవర్గంలో పలు మండలాల కు చెందిన లబ్ధిదారులకు 4,00,000 (నాలుగు లక్షల రూయపాల) విలువైన సిఎమ్ఆర్ఎఫ్ చెక్కులను మన స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడల సిద్దయ్య, జనగామ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గణిపాక మహేందర్ , బచన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త కరుణాకర్ రెడ్డి, జనగామ మండల మాజీ అధ్యక్షులు చిర్ర సత్యనారాయణ రెడ్డి ,జనగామ మండల మాజీ అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, చిర్ర హనుమంత రెడ్డి ఎర్రగొల్లపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్,ఎర్రగొల్లపహాడ్ మాజీ సర్పంచ్ బైరగోని చంద్రం గౌడ్, పిల్లి కొమురయ్య, జయ మల్లేష్, సలేంద్రి శ్రీనివాస్ యాదవ్, గుజ్జుల మధు, బాల్నే నరేష్ గౌడ్, లింగాల రాజేందర్ రెడ్డి, కడారీ వెంకట్, బైరగోని శ్రీహరి, బైరగోని రాజు, చంద్ర శేఖర్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ యాసారపు పరుశరాములు పాల్గొన్నారు



# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీఆర్ఎస్

## - పటణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మసురం రవీందర్

**కొడకండ్ల,సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్(సూర్య)** తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి ఐదుగురు రాజ్యసభ సభ్యులు ఉన్నప్పటికీ, దేశంలో అత్యున్నత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయకుండా దూరంగా ఉండటం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమేనని కొడకండ్ల పట్టణ శాఖ అధ్యక్షులు మసురం రవీందర్ అన్నారు. కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశగాని నాగరాజు అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల కెసిఆర్ కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ చూపిన ఈ నిర్లక్ష్యం భారతదేశ స్థాయిలో తెలంగాణ ప్రజల గౌరవాన్ని దిగదార్చిందన్నారు. రాజ్యాంగ విలువలత తరపున పార్లమెంట్‌లోకి వెళ్లి ప్రమాణం చేసిన వారు, దేశానికి అత్యంత కీలకమైన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోకపోవడం అనేది దేశ ద్రోహం తప్ప మరొకటి కాదని ఆయన ఆరోపించారు. బాధ్యతను వదిలేసి పారిపోయిన ఈ తీరుతో బిఆర్ఎస్ పార్టీ, రాష్ట్ర గౌరవానికీ తూట్లు పొడిచిందన్నారు ప్రజాస్వామ్యం, రాజ్యాంగం రాజకీయాలు అన్న మాటలు కేటీఆర్ కెసిఆర్ లకు నోట్లో మాటలే కానీ పనిలో లేవని ఈ ఘటన నిరూపించిందన్నారు ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రతినిధులు, ప్రజాస్వామ్యానికి సంబంధించిన కీలక నిర్ణయాల్లో పాల్గొనకపోవడం తెలంగాణ ప్రజలను అవమానపరిచినట్లన్నారు. ఈ ఘోర వైఖరిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇకనైనా బారాస పార్టీ నాయకులు తమ బాధ్యతను గుర్తించి, రాష్ట్ర ప్రతిష్టను కాపాడే విధంగా నడుచుకోవాలి. లేనిపక్షంలో తెలంగాణ ప్రజల ఆగ్రహాన్ని చదువు చూడాల్సి వస్తుందన్నారు కాలేశ్వరం అవినీతి పనుల్లో సిబిఐ ఎంక్వయిరీ నుంచి తప్పించుకునే అందుకే కేటీఆర్ కేసీఆర్ భరోసా ఉపరాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉందని ఆయన అన్నారు. పార్టీ అధిష్టానం విప్ కు సంబంధం లేకుండా ఓటు వేసే హక్కు కలిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్యసభ ఎంపీలు ఓటు హక్కుల పాల్గొని తెలుగు బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా నాకు రాదు డిమాండ్ చేశారు.



# జనగామ మండల మహిళా అధ్యక్షురాలు కాముని జయ శ్రీనివాసు ని పరామర్శించిన నాగపురి కిరణ్ కుమార్ గౌడ్



**జనగామ టౌన్ సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య** ఇటీవల కారు ప్రమాదంలో గాయపడిన కాముని జయ శ్రీనివాసుని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త కరుణాకర్ రెడ్డి జనగామ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గణిపాకం మహేందర్ జనగాం మండల మాజీ అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి చిర్రా హనుమంత రెడ్డి జయ మల్లేష్ సలేంద్ర శ్రీనివాస్ యాదవ్ గుజ్జుల మధు బాలనే నరేష్ గౌడ్ లింగాల రాజేందర్ రెడ్డి కడారి వెంకట్ యాసారపు పరశురాములు తదితరులు పాల్గొన్నారు

# నకిలీ వైద్యులపై చర్యలు తప్పవు

## - డిఎం అండ్ హెచ్ వో.మల్లికార్జునరావు





**స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్09,మేజర్ న్యూస్(సూర్య):** నకిలీ వైద్యులపై చర్యలు తప్పవని జనగామ జిల్లా డిఎం అండ్ హెచ్ వో మల్లికార్జునరావు హెచ్చరించారు. మంగళవారం ఆయన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలో పలు ఆర్ఎంపీ క్లినిక్ లలో దాడులు నిర్వహించారు. అక్రమంగా నిర్వహిస్తున్న సంపత్,సదానందం క్లినిక్ లను సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపిలు అర్హత లేకున్నా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. సీజ్ చేసిన వారు మళ్లీ వైద్యం చేస్తే కేసులు పెట్టి జైలుకు పంపడం ఖాయమన్నారు. ప్రజలు కూడా అర్హత కలిగిన డాక్టర్ల వద్దనే పరీక్షలు,చికిత్సలు చేయించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ వో సుధీర్,ఇంచార్జ్ డెమో ప్రభాకర్, సీహెచ్ వో మల్లికార్జున్,డాక్టర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.